ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 24, మే 2023 | 16 పేజీలు






2లో..

# జేపీఎస్‌ల ఆందోళనతో..

# దిగొచ్చిన ప్రభుత్వం

## సర్వీస్ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నిర్ణయం

గత నాలుగేళ్లుగా గ్రామాల్లో ఉన్నత సేవలు అందిస్తున్న జేపీఎస్‌ల శ్రమకు ఫలితం దక్కింది. నిరవధిక సమ్మెకు దిగిన సమయంలో ఒక దశలో ఆందోళనకు గురయ్యారు. ప్రభుత్వ హెచ్చరికలు, నోటీసుల నడుమ ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ చివరకు ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మె విరమింపజేయగా మే 14న తిరిగి విధుల్లో చేరారు. సమస్య పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలుకు ముఖ్యమంత్రి కీలక నిర్ణయం చేయడం పట్ల పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఖమ్మం ప్రభాతవార్త

ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా నియమించబడ్డారు. మూడు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ అవ్వగానే సర్వీస్ క్రమబద్ధీకరిస్తామని నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొన్నది. ఆ తరువాత

# కష్టాల కడలిలో అన్నదాతలు

8లో..









2లో..

## ఓట్లు మార్పులు చేర్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్









16లో..

## ఆత్మీయ సమ్మేళనంతో మంత్రిలో ఆందోళన

మువ్వా, స్వర్ణకుమారి




## జన జాతీయ ఖేలో మహోత్సవ్ జాతీయ పోటీలకు దుమ్ముగూడెం క్రీడాకారిణి ఎంపిక

-ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో జరిగే అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన దుమ్ముగూడెం మండల వాసి






# జెపిఎస్‌ల ఆందోళనకు దిగొచ్చిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

మరో సంవత్సరం ప్రొబేషన్ పీరియడ్ ప్రభుత్వం పెంచినప్పటికీ ఓపిక పట్టారు. నాలుగు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ సర్వీస్ క్రమబద్ధీకరించకపోవడ ంతో ఆందోళనకు దిగారు. ప్రభుత్వ హామీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిస్తూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని జెపిఎస్‌లు ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చారు. గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయిలో దశల వారీగా ఆందోళనలు చేపట్టారు. చివరగా ఏప్రిల్ 28 నుండి మే 13 వరకు 16 రోజులు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె కాలంలో ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడినప్పటికీ ఎక్కడా జంకకుండా ధైర్యంగా ముందుకు సాగారు. ఉద్యోగాల నుండి తొలగిస్తామని నోటీసులు జారీ చేసినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఆందోళనలు కొనసాగించారు. ఎట్టకేలకు అనుకున్నది సాధించారు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు. ముఖ్యమంత్రి కెసిఆర్ జేపీఎస్‌ల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తామని సోమవారం హామీ ఇచ్చారు. ఈ మేరకు కమిటీని ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. గత నాలుగేళ్లుగా గ్రామాల్లో ఉన్నత సేవలు అందిస్తున్న జెపిఎస్‌ల శ్రమకు ఫలితం దక్కింది. నిరవధిక సమ్మెకు దిగిన సమయంలో ఒక దశలో ఆందోళనకు గురయ్యారు. ప్రభుత్వ హెచ్చరికలు, నోటీసుల నడుమ ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ చివరకు ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మె విరమింపజేయగా మే 14న తిరిగి విధుల్లో చేరారు. సమస్య పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలుకు ముఖ్యమంత్రి కీలక నిర్ణయం చేయడం పట్ల పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి సర్వీస్ క్రమబద్ధీకరణకు విధి, విధానాలు ఖరారు చేయాలని సీఎం కెసిఆర్ పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా వారి పనితీరు మదింపు చేయడానికి జిల్లా స్థాయిలో కలెక్టర్‌ల ఆధ్వర్యంలో కమిటీలు వేయాలని సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్), జిల్లా ఫారెస్టు అధికారి, జిల్లా ఎస్పీ లేదా డిసిపి సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర స్థాయి నుండి కార్యదర్శి స్థాయి, హెచ్‌వోడీ స్థాయి అధికారి పరిశీలకుడిగా ఉంటారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమిస్తారు. జిల్లా స్థాయి నుండి వచ్చిన ప్రతిపాదనలు రాష్ట్ర స్థాయి కమిటీ పరిశీలించి సీఎస్‌కు నివేదికను అందజేస్తారు. ఈ ప్రక్రియ సాధ్యమైనంత తొందరలో పూర్తి చేస్తే జేపీఎస్‌లు సర్వీస్ క్రమబద్ధీకరణ ఆర్డర్స్‌ను పొందవచ్చు. భారతదేశంలో సహజంగా కమిటీలు వేస్తుంటారు. సమస్యల పరిష్కారానికి వేసే కమిటీలు కాలయాపనకు దారి తీస్తాయని అంటుంటారు. అలా కాకుండా ప్రక్రియను వేగవంతం చేసి నివేదికను త్వరగా ప్రభుత్వానికి పంపి సమస్య పరిష్కరిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఉన్నత చదువులు చదువుకున్న వారు ఎక్కువగా ఉన్నారు. ఈ నేపధ్యంలో వారి అర్హతలను గుర్తించి సర్వీస్ క్రమబద్ధీకరణ ఆర్డర్స్‌ను వెంటనే జారీ చేస్తే ప్రయోజనం కలుగుతుందంటున్నారు. ఇదిలా ఉండగా జెపిఎస్‌లనుఎ 2019, ఏప్రిల్‌లో ఎంపిక చేశారు. మూడేళ్ల కాంట్రాక్టును 2021లో నాలుగేళ్లకు పెంచారు. 2023, ఏప్రిల్ 11న కొంత మంది నాలుగేళ్లు, మరికొంత మంది మూడేళ్ల సర్వీస్‌ను పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో ఎక్ కడా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించకుండా సమస్య పరిష్కారానికై జెపిఎస్‌లు ఉద్యమించారు. ఎట్టకేలకు వారి న్యాయమైన సమస్య పరిష్కారానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో వారు మరింత ఉత్సాహంతో పనిచేయనున్నారు. జెపిఎస్‌ల నియామకం తరువాతే గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయి. అంతకు ముందు మూడు, నాలుగు గ్రామాలకు ఒక పంచాయతీ కార్యదర్శి ఉండేవారు. పనుల నిర్వహణలో జాప్యం జరిగేది. జనం ఇబ్బంది పడ్డారు. జెపిఎస్‌లను అన్ని గ్రామాల్లో నియమించడంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనుల్లో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నారు. గ్రామాలకు అవార్డులు రావడంలో ప్రధాన భూమిక వహిస్తున్నారు. సరీ ్వస్ క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం హామీ ఇవ ్వడంతో జెపిఎస్‌లు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల సీఎం కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు.

# భద్రాద్రి గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరాలి

**-అందుకు కార్యకర్తలు సంసిద్ధం కావాలి**
**-గ్రూప్ తగాదాలు పక్కన పెట్టండి**
**-మాజీ ఎమ్మెల్సీ బాలసాని**





చర్ల, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికలకు టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుండే సన్నద్ధం కావాలని భద్రాద్రి గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం చర్లలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత 9 ఏండ్ల పాలనలో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అందజేసిందని తెలిపారు. షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ, రైతు బంధు, దళితబంధు, మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌కే చెందుతుందని అన్నారు. పొత్తులు ఉన్నా లేకున్నా .. ఈ సారి భద్రాచలం గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు. వర్గ విభేదాలు మరిచి ప్రతి ఒక్కళ్ళు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాల వారికి హైదరాబాద్ కేంద్రంగా ప్రత్యేక భవనాలు నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళణంలో చర్ల, వెంకటాపురం మండల కార్యదర్శులు సోయం రాజారావు, జంపా రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదబోయిన బుచ్చయ్య, చర్ల సొసైటీ చైర్మన్ పరుచూరి రవికుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పోసరాజు రాజా, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నక్కబోయిన శ్రీనివాస్‌యాదవ్, మేజర్ పంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణ, పొటేరు శ్రీనివాసరెడ్డి, కాకి అనిల్, సోషల్‌మీడియా ఇంచార్జ్ పంజా రాజు, దొడ్డి సూరిబాబు, మాధవరావు, సీతావతిరాజు, కొప్పినీడు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు మార్పులు చేర్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

కొత్తగూడెం, మే 23 - ప్రభాతవార్త: ఓటరు జాబితాలో అర్హులకు ఓటుహక్కు కల్పించడం, అనర్హులను తొలగించడంలో రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో అర్హులకు ఓటుహక్కు కల్పన, అనర్హుల ఓటు హక్కు తొలగించడం, ఫారం 6,7,8 ఫోటో సిమిలర్ ఎంట్రీస్ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఐదు నియోజకవర్గాల పరిధిలో 18,438 మంది ఫోటో సిమిలర్ ఎంట్రీలున్నట్లు గుర్తించామని, వారిలో 38 మరణించారని, 92 మంది ఇతర ప్రాంతాలకు మారినట్లు విచారణలో తేలినట్లు చెప్పారు. 378 మందిని ఓటుహక్కు పొందడానికి అర్హులుగా గుర్తించి వారిని ఫారం 6 జారీ ద్వారా నూతన ఓటర్లుగా నమోదు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి 5వ తేదీ వరకు తొలగిం4చని 30,534 మంది ఓటర్లలో 26.908మందిని క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించామని, పొరపాటున తొలగించిన 1198 మందికి తిరిగి ఫారం 6 జారీ ద్వారా ఓటుహక్కు కల్పనకు నమోదు చేసినట్లు చెపానరు. జిల్లాలోని 1092 పోలింగ్ కేంద్రాల పరిధి లో 6కంటే ఎక్కువ ఓట్లున్న గుర్తించిన 18,308 ఇండ్లలో 1,61,522 మంది ఓటర్లున్నారని, వారిలో 90384 మందిని క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించామని, వారిలో 80,120 మంది సక్రమమని తేలిందని, 10,264 మంది సవరణలు అవసరమైన ఓటర్లున్నట్లు గుర్తిం చామని అన్నారు.

ఏప్రిల్1, జూలై 1, అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే ఓటర్లు ప్రతీ ఒక్కరూ ఓటుహకునఉక పొందాలని చెప్పా రు. ఈ సమావేశంలో అదనపు కలెక్టరన వెంక ేటేశ్వర్లు, ఎన్నికల సిబ్బంది నవీన్, పలు పార్టీల నుంచి ఆనందరావు, లక్ష్మణ్ అగర్వాల్, షేక్ అన్వర్, మధు, సత్యానారాయణలు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## కేసీఆర్ న్యూట్రిసన్ కిట్ పథకం అమలు

## రాష్ట్ర వ్యాప్తంగా 3208 పల్లె దావఖానాలు ఏర్పాటు

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తన్నీరు హరీశ్‌రావు

ఖమ్మం, మే 23, ప్రభాతవార్త: సబ్ సెంటర్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాదు నుండి మంత్రి స్థాయి వైద్యశాఖ ఉన్నత అధికా రులతో కలిసి జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్యశాఖ అ ధికారులతో ఆరోగ్యభవనాల నిర్మాణాలు, జిల్లాలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భ ంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో అనీమియా సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలు చేస్తుందని, మొదటి దశలో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని, ప్రస్తుతం మిగిలిన 24 జిల్లాలకు విస్తరింప జేస్తున్నామని అన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్యం, సంరక్షణ కోసం కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి గర్భిణి స్త్రీకి 2 సార్లు కేసిఆర్ న్యూట్రిషన్ అందిస్తామని తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం లాంచ్ చేయాలని మంత్రి తెలిపారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగాఇ 6.84 లక్షల మంది గర్భిణి స్త్రీలు ఉంటారని, 2వ ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, 3వ ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ సమయంలో 2 సార్లు గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ ఇస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 111 కేంద్రాలను గుర్తించామని, న్యూట్రిషన్ కిట్‌ల పంపిణీ కి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. దీని వలన అనీమియా సమస్యకు శాశ్వత పరిష్కారం ఉంటుందని అన్నారు. కేసీఆర్ కిట్ పథకం వల్ల రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఎంఎంఆర్, ఐఎంఆర్ రేట్ల నియంత్రణలో దేశంలో 3వ స్థానంలో నిలిచామన్నారు. 100 శాతం ఇన్సిస్టిట్యూట్ డెలవరీలు జరుగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా 2038 ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్లు మంజూరు చేశామని తెలిపారు. 422 సబ్ సె ంటర్ల నిర్మాణ పనులు పూర్తి చేశామని, మరో 177 నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. 610 నిర్మాణ పనులు వివిధ దశలలో ఉన్నాయని మంత్రి హరీశ్‌కు అధికారులు వివరించారు. రాష్ట్రంలో 63 సబ్ సెంటర్ భవనాలకు భూ కేటాయింపులు జరగలేదని, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీలకు నిధులను విడుదల చేశామని, వారం రోజుల్లో మరో 400 కోట్లు నిధులు విడుదల చేస్తామని అన్నారు. సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నిధుల సమస్య లేనందున త్వరితగతిన 766 సబ్ సెంటర్ల టెండర్ల ప్రక్రియ ఫైనల్ చేసి పనులు ప్రారంభించాలని, సబ్ సెంటర్‌లను త్వరితగతిన వేగంగా నిర్మించి ్ర పజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3208 పల్లె దావఖానాలు ఏర్పాటు చేసి గ్రామీణ ్ర పాంతంలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వీటిలో ఇప్పటికే 2995 మైల్ల లెవల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించామన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 211 పోస్టులను జిల్లా స్థాయిలో భర్తీ చేయాలని తెలిపారు. 80 పని దినాలలో రాష్ట్ర వ్యాప్తంగా కోటిన్నర మంది ప్రజలకు కంటి పరీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రి కలెక్టర్లను వైద్య సిబ్బందిని అభినందించారు. రాష్ట్రంలో 1.5 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 21.4 లక్షల మందికి రీడింగ్ గ్లాస్‌లు, 17.08 లక్షల మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కంటి వెలుగులో లక్ష్యాన్ని పూర్తి చేసుకున్న 737 బృంధాలలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులను ఆస్పత్రులలో విధులకు పంపాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆప్తమాలజిస్టులను మిగిలి ఉన్న కంటి వెలుగు బృంధాలకు అటాచ్ చేసి ప్రజలకు విస్తృతంగా కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్ మాట్లాడుతూ ఎంబిబిఎస్ వైద్యుల నియామకానికి చర్యలు తీసుకుంటున్న తెలిపారు. జిల్లా వైద్య కళాశాలకు 25 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లలో 6గురు ఇప్పటికే రిపోర్ట్ చేసినట్లు, మిగతా వారు నేడు రిపోర్టుచేస్తున్నారని తెలిపారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ పంచాయతీ రాజ్ అధికారులతోసబ్ సెంటర్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించారు.

# అత్యంత వైభవంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, మే 23ః అత్యంత వైభవంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయ న మంగళవారం "ప్రభాతవార్త"తో ప్రత్యేకంగా మాట్లాడారు. వచ్చే నెల 2 నుండి 21 రోజుల పాటు ఉత్సవాలు జరపడం జరుగుతుందన్నారు. పినపాక నియోజకవర్గంలో ఆవిర్భావ ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలను ఉత్సవాల్లో భాగస్వాములై చేయాలన్నారు.

# పాల్వంచలో మహిళ కిడ్నాప్ కలకలం...

– విచక్షణా రహితంగా చెట్టుకు కట్టేసి కొట్టిన ఘటన– తప్పించుకొని పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

**పాల్వంచ క్రైం, మే 23 – ప్రభాతవార్త:** పాల్వంచలో ఓ ఫార్మా షాప్‌లో పనిచేస్తున్న బానోత్ స్రవంతి అనే మహిళను సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో షాపుకు వచ్చిన నేపద్యంలో రెండు కార్లలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను షాప్‌లో నుంచి బలవంతంగా కారులో ఎక్కించుకొని తీసుకొని వెళ్లారు. ఆమెను మరిపెడ బంగ్లాలోని నిర్మానుష్యమైన మామిడి తోటలోకి తీసుకెళ్లి ఓ చెట్టుకు కట్టేసి విచక్షణా రహితంగా కొట్టారు. అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఆ మహిళ ఒంటినిండా వాతలు తేలాయి. అక్కడ నుంచి తప్పించుకొని ఒక లారీ ఎక్కి రాత్రి 10 గంటలకు పాల్వంచకు చేరుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని బాధితురాలు తెలిపింది. ఆ మహిళకు తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధిత మహిళ మాత్రం నిన్న



ఉదయం తనను కిడ్నాప్ చేసిన సమయంలో మా షాప్ ఓనర్ 100కు డయల్ చేసి చెప్పిన సరైన సమయంలో స్పందించలేదని వాపోయారు. రెండు కార్లలో ఐదుగురు ఆడవాళ్లతో కలిసి మొత్తం 10 మంది ఆ మహిళను బలవంతంగా కిడ్నాప్ చేశారని తెలిపింది. ఈ కిడ్నాప్‌కు అక్రమ సంబంధమే కారణమా... మరి ఏమైనా ఇతర కారణాలు ఉన్నాయా పోలీసులు విచారణలో తేలాల్సి ఉంది. రామకృష్ణ అనే వ్యక్తితో స్రవంతికి వివాహేతర సంబంధం ఉందని, రామకృష్ణ కుటుంబ సభ్యులు స్రవంతిని బలవంతంగా తీసుకెళ్లి కొట్టారని తెలుస్తోంది. స్రవంతి వల్ల నా కాపురం ఆగమైందని రామకృష్ణ భార్య, ఆమె తరపు బంధువులు కిడ్నాప్ చేసి దాడి చేసినట్లు తెలుస్తోంది.

IN THE COURT OF THE IV ADDL.
DISTRICT SESSIONS JUDGE
CUM FAMILY COURT,
AT SANGAREDDY
I A. NO. 501 OF 2022
IN
O.S. No. 88 of 2022

Between:
**Mohd. Haneef .P ...Petitioner/Plaintiff**
AND
1) M/s Fortune 9 Estates
2) Mrs. T Radha Devi
3) Sri Ravi Archit Reddy
4) Sri Medisetti Srinivas Kumar
5) Sri Kuthuru Jalapathi Reddy
6) Kathi Vivekananda Reddy
7) Sri Ravi Abhjith Reddy
8) Dr. Nukasani Balaji
**...Respondents/Defendants**

To
**Mrs. T. Radha Devi**
w/o Late T. Singa Rao
Flat No. 306, 3rd Floor,
Tatikonda Towers, Mustafa Nagar
Khammam 507 001
Cell No. 6305096156
**...Respondent No.2**

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above said I.A. No. 501 of 2022 in O.S. No 88 of 2022 against the Respondents for grant ad-interim injunction order in favour of the Petitioner restraining the Respondents, and its agents from alienating, entering into agreements, and creating any third party interest in the suit schedule property i.e. Plot No. 1, admeasuring 550 Sq. Yds., in survey Nos. 104, 105, 107, & 108 an extent of Ac 18-00 Gts., situated at Pati Village and Gram Panchayat, Patancheru Mandal, Sanga Reddy District. If any person(s) having any objection or claim in respect of the above said I A Claim may appear before the Hon'ble Court on 12.06.2023 at 10:30 A.M by person or through an Advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

(BY ORDER OF THE COURT)
**C. PRABHAKARA RAO**
**M. AMARENDER REDDY**
**ADVOCATES**
H.No. 8-3-833/202, Plot No.202, Phase - II
Kamalapuri Colony, Hyderabad - 500072

IN THE COURT OF THE IV ADDL.
DISTRICT SESSIONS JUDGE
CUM FAMILY COURT,
AT SANGAREDDY
I.A.NO. 502 OF 2022
IN
O.S. No. 89 of 2022

Between:
**Mr. Mohammad Mia Shaik**
**...Petitioner/Plaintiff**
AND
1) M/s Fortune 9 Estates
2) Mrs. T Radha Devi
3) Sri Ravi Archit Reddy
4) Sri Medisetti Srinivas Kumar
5) Sri Kuthuru Jalapathi Reddy
6) Kathi Vivekananda Reddy
7) Sri Ravi Abhjith Reddy
8) Dr. Nukasani Balaji
**...Respondents/Defendants**

To
**Mrs. T. Radha Devi**
w/o Late T. Singa Rao
Flat No. 306, 3rd Floor, Tatikonda Towers, Mustafa Nagar, Khammam 507 001, Cell No. 6305096156
**...Respondent No.2**

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above said I.A. No. 502 of 2022 in O.S. No 89 of 2022 against the Respondents for grant ad-interim injunction order in favour of the Petitioner restraining the Respondents, and its agents from alienating, entering into agreements, and creating any third party interest in the suit schedule property i.e. Plot No. 41, admeasuring 400 Sq. Yds., in survey Nos. 104, 105, 107, & 108 an extent of Ac 18-00 Gts., situated at Pati Village and Gram Panchayat, Patancheru Mandal, Sanga Reddy District. If any person(s) having any objection or claim in respect of the above said I A Claim may appear before the Hon'ble Court on 12.06.2023 at 10:30 A.M by person or through an Advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

(BY ORDER OF THE COURT)
**C. PRABHAKARA RAO**
**M. AMARENDER REDDY**
**ADVOCATES**
H.No. 8-3-833/202, Plot No.202, Phase - II
Kamalapuri Colony, Hyderabad - 500072

IN THE COURT OF THE IV ADDL.
DISTRICT SESSIONS JUDGE
CUM FAMILY COURT,
AT SANGAREDDY
I.A.NO. 505 OF 2022
IN
O.S. No. 90 of 2022

Between:
**Mrs. D. Sujatha Kumari**
**...Petitioner/ Plaintiff**
AND
1) M/s Fortune 9 Estates
2) Mrs. T Radha Devi
3) Sri Ravi Archit Reddy
4) Sri Medisetti Srinivas Kumar
5) Sri Kuthuru Jalapathi Reddy
6) Kathi Vivekananda Reddy
7) Sri Ravi Abhjith Reddy
8) Dr. Nukasani Balaji
**...Respondents/Defendants**

To
**Mrs. T. Radha Devi**
w/o Late T. Singa Rao
Flat No. 306, 3rd Floor, Tatikonda Towers, Mustafa Nagar, Khammam 507 001. Cell No. 6305096156
**...Respondent No.2**

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above said I.A. No. 505 of 2022 in O.S. No 90 of 2022 against the Respondents for grant ad-interim injunction order in favour of the Petitioner restraining the Respondents, and its agents from alienating, entering into agreements, and creating any third party interest in the suit schedule property i.e. Plot Nos. 32, 33, 34, 35, 36, 37, 38 & 39 (Revised Plot Nos. as per HMDA Plan), 34, 35, 36, 37, 38, 39, 40 & 41, admeasuring 3000 Sq. Yds., in survey Nos. 104, 105, 106, 107, & 108 an extent of Ac 18-00 Gts., situated at Pati Village and Gram Panchayat, Patancheru Mandal, Sanga Reddy District. If any person(s) having any objection or claim in respect of the above said I A Claim may appear before the Hon'ble Court on 12.06.2023 at 10:30 A.M by person or through an Advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

(BY ORDER OF THE COURT)
**C. PRABHAKARA RAO**
**M. AMARENDER REDDY**
**ADVOCATES**
H.No. 8-3-833/202, Plot No.202, Phase - II
Kamalapuri Colony, Hyderabad - 500072

IN THE COURT OF THE IV ADDL.
DISTRICT SESSIONS JUDGE
CUM FAMILY COURT,
AT SANGAREDDY
O.S. No. 88 of 2022

Between:
**Mohd. Haneef .P ...Plaintiff**
AND
1) M/s Fortune 9 Estates
2) Mrs. T Radha Devi
3) Sri Ravi Archit Reddy
4) Sri Medisetti Srinivas Kumar
5) Sri Kuthuru Jalapathi Reddy
6) Kathi Vivekananda Reddy
7) Sri Ravi Abhjith Reddy
8) Dr. Nukasani Balaji **...Defendants**

To
**Mrs. T. Radha Devi**
w/o Late T. Singa Rao
Flat No. 306, 3rd Floor,
Tatikonda Towers, Mustafa Nagar
Khammam 507 001
Cell No. 6305096156
**...Defendant No.2**

Please take notice that the above named Plaintiff has filed the above said O.S. No 88 of 2022 against the Defendants for Suit for Specific Performance of Contract of Sale and Delivery of Possession of Plot No. 1, admeasuring 550 Sq. Yds., in survey Nos. 104, 105, 107, & 108 an extent of Ac 18-00 Gts., situated at Pati Village and Gram Panchayat, Patancheru Mandal, Sanga Reddy District. If any person(s) having any objection or claim in respect of the above said Suit Claim may appear before the Hon'ble Court on 12.06.2023 at 10:30 A.M by person or through an Advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

(BY ORDER OF THE COURT)
**C. PRABHAKARA RAO**
**M. AMARENDER REDDY**
**ADVOCATES**
H.No.8-3-833/202, Plot No.202, Phase-II,
Kamalapuri Colony, Hyderabad-500072

IN THE COURT OF THE IV ADDL.
DISTRICT SESSIONS JUDGE
CUM FAMILY COURT,
AT SANGAREDDY
O.S. No. 89 of 2022

Between:
**Mr. Mohammad Mia Shaik ...Plaintiff**
AND
1) M/s Fortune 9 Estates
2) Mrs. T Radha Devi
3) Sri Ravi Archit Reddy
4) Sri Medisetti Srinivas Kumar
5) Sri Kuthuru Jalapathi Reddy
6) Kathi Vivekananda Reddy
7) Sri Ravi Abhjith Reddy
8) Dr. Nukasani Balaji **...Defendants**

To
**Mrs. T. Radha Devi**
w/o Late T. Singa Rao
Flat No. 306, 3rd Floor,
Tatikonda Towers, Mustafa Nagar
Khammam 507 001
Cell No. 6305096156
**...Defendant No.2**

Please take notice that the above named Plaintiff has filed the above said O.S. No 89 of 2022 against the Defendants for Suit for Specific Performance of Contract of Sale and Delivery of Possession of Plot No. 41, admeasuring 400 Sq. Yds., in survey Nos. 104, 105, 107, & 108 an extent of Ac 18-00 Gts., situated at Pati Village and Gram Panchayat, Patancheru Mandal, Sanga Reddy District. If any person(s) having any objection or claim in respect of the above said Suit Claim may appear before the Hon'ble Court on 12.06.2023 at 10:30 A.M by person or through an Advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

(BY ORDER OF THE COURT)
**C. PRABHAKARA RAO**
**M. AMARENDER REDDY**
**ADVOCATES**
H.No.8-3-833/202, Plot No.202, Phase-II,
Kamalapuri Colony, Hyderabad-500072

IN THE COURT OF THE IV ADDL.
DISTRICT SESSIONS JUDGE
CUM FAMILY COURT,
AT SANGAREDDY
O.S. No. 90 of 2022

Between:
**Mrs. D. Sujatha Kumari ...Plaintiff**
AND
1) M/s Fortune 9 Estates
2) Mrs. T Radha Devi
3) Sri Ravi Archit Reddy
4) Sri Medisetti Srinivas Kumar
5) Sri Kuthuru Jalapathi Reddy
6) Kathi Vivekananda Reddy
7) Sri Ravi Abhjith Reddy
8) Dr. Nukasani Balaji **...Defendants**

To
**Mrs. T. Radha Devi**
w/o Late T. Singa Rao
Flat No. 306, 3rd Floor,
Tatikonda Towers, Mustafa Nagar
Khammam 507 001
Cell No. 6305096156
**...Defendant No.2**

Please take notice that the above named Plaintiff has filed the above said O.S. No 90 of 2022 against the Defendants for Suit for Specific Performance of Contract of Sale and Delivery of Possession of Plot Nos. 32, 33, 34, 35, 36, 37, 38 & 39 (Revised Plot Nos. as per HMDA Plan), 34, 35, 36, 37, 38, 39, 40 & 41, admeasuring 3000 Sq. Yds., in survey Nos. 104, 105, 106, 107, & 108 an extent of Ac 18-00 Gts., situated at Pati Village and Gram Panchayat, Patancheru Mandal, Sanga Reddy District. If any person(s) having any objection or claim in respect of the above said Suit Claim may appear before the Hon'ble Court on 12.06.2023 at 10:30 A.M by person or through an Advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

(BY ORDER OF THE COURT)
**C. PRABHAKARA RAO**
**M. AMARENDER REDDY**
**ADVOCATES**
H.No.8-3-833/202, Plot No.202, Phase-II,
Kamalapuri Colony, Hyderabad-500072

## టెన్త్, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు కోచింగ్ క్యాంపులు ఏర్పాటు

### ఆర్‌సీవో డేవిడ్‌రాజ్

**భద్రాచలం, ప్రభాతవార్త :** టెన్త్, ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల కోసం గిరిజన గురుకుల విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు నిచ్చేందుకు భద్రాచలం, కిన్నెరసానిలో కోచింగ్ క్యాంపు తరగతులు ఏర్పాటు చేసినట్లు భద్రాచలం ఐటిడిఎ ఏపీవో (జనరల్), గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి హెచ్. డేవిడ్‌రాజ్ తెలిపారు. భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో నిర్వహిస్తున్న అడ్వాన్స్ సప్లమెంటరీ కోచింగ్ క్యాంపు తరగతులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ .. భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో గిరిజన గురుకులాల్లో చదివి టెన్త్, ఇంటర్ పరీక్షల్లో తప్పిన బాల, బాలికల ప్రయోజనార్థం ఏప్రిల్ 22 నుండి, పరీక్షల వరకు బాలికలకు భద్రాచలం గిరిజన గురుకుల సంస్థలో, బాలురకు కిన్నెరసానిలో కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భద్రాచలం, వైరా, మణుగూరు, అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం, సుదిమల్ల, అంకంపాలెం తదితర 7 గిరిజన గురుకులాల నుంచి మొత్తం 255 మంది ఇంటర్ బాలికలు భద్రాచలం గిరిజన గురుకుల కోచింగ్ క్యాంపులో తర్ఫీదు పొందుతున్నట్లు వెల్లడించారు. దమ్మపేట, కిన్నెరసాని, గుండాల, ఖమ్మం, సింగరేణి, తిరుమలాయపాలెం తదితర గిరిజన గురుకులాల నుండి 200 మంది ఇంటర్ బాలురు కిన్నెరసానిలో నిర్వహిస్తున్న కోచింగ్ క్యాంపును హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో 79 మంది బాలికలు, కిన్నెరసానిలో 30 మంది బాలురు 10వ తరగతి సప్లిమెంటరీ కోచింగ్ క్యాంపులో హాజరవుతున్నట్లు వెల్లడించారు. గిరిజన గురుకుల కళాశాలలో నిర్వమిస్తున్న అడ్వాన్స్ జేఈఈ కోచింగ్ తరగతులను కూడా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ ఎం. దేవదాస్, కళాశాల, పాఠశాల స్టాఫ్ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



## అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా.... అక్కడికక్కడే రైతు మృతి

**కామేపల్లి, మే 23, ప్రభాతవార్త ః**



అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం బాసిత్‌నగర్ గ్రామ పంచాం యతీ పరిధిలోని పూసల తండాలో మంగళ వారం చోటుచేసు కుంది. అందుకు సంబం ధించిన వివ రాలు.... పోలీసుల కథనం మేరకు బదావత్ శ్రీనివాస్ (36) పొలంలో దుక్కిని ట్రాక్టర్‌తో దునేనంనదుకు వెలుతుండగా చెరువుగట్టు ఎక్కించబోయి అదుపుతప్పి పల్టీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన యజమాని ట్రాక్టర్ ప్రమాదంలో మరణించడంతో భార్య, ఇరువురు పిల్లలు బోరున విలపించారు. దీంతో గిరిజన గ్రామమైన పూసలతండాలో విషాదం అలుముకుంది. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ బాధిత కుటుంబీకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తెలిపారు.

## దొంతికుంట చెరువులో మృతదేహం లభ్యం పట్టణానికి చెందిన అమీర్‌గా గుర్తింపు





**అశ్వారావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త:** పట్టణంలోని దొంతికుంట చెరువులో మంగళవారం తెల్లవారుజామున మృతదేహం గుర్తించడం జరిగింది. దొంతికుంట చెరువులో మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు పోలీస్‌లకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిఐ బాలకృష్ణ నేతృత్వంలో ఎస్ఐ రాజేష్ కుమార్, ఇతర సిబ్బందితో స్థానికుల సహకరాంతో మృతదేహాన్ని బయటకు తీశారు. కాగా మృతుడు పట్టణానికి చెందిన ఎస్‌కె అమీర్(25)గా గుర్తించారు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బోదకాలు వ్యాధి గ్రహస్తులకు క్విట్‌ల పంపిణీ

**బోనకల్ ప్రభాతవార్త:** ఆళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామంలో ఉన్నా బోదకాలు వ్యాధి గ్రహస్తులకు క్విటులను సర్పంచ్ మర్రి తిరుపతిరావు చేతులమీదుగా పంచారు. బోదకాలు సమస్య క్యూలేక్స్ రకం దోమ కుట్టడం వల్ల వస్తుందని, ఈ వ్యాధి ఫైలేరియా అనే సూక్ష్మక్రిమి ద్వారా సంక్రమిస్తుందని, ఇంటి పరిసరాల్లో ఉన్న మురుగు నీటిలో గుడ్డుపెట్టి వృద్ధి చెందే క్యూలేక్స్ దోమ ద్వారా ఇది ఒక్కరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, ఇవి లింప్ గ్రంధుల్లో చేరి అక్కడ పెద్దగా పెరగడం వల్లే మనకి బోదకాలు వస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో పీహెచ్‌డి సూపర్‌వైజర్ దానయ్య, ఏఎన్ఎం తిరపతమ్మ, ఆశా కార్యకర్తలు కళావతి, రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి పరశురాం, వ్యాధి గ్రస్తులు పాల్గొన్నారు.




# భద్రాచలం ప్రజానీకంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష

## -ఎమ్మెల్యే పొదెం వీరయ్య

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం నియోజకవర్గాన్ని జల సమాధి చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందా అని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య ధ్వజమెత్తారు. భద్రాచలం ప్రజానీకంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య పాల్గొని మాట్లాడుతూ .. గోదావరి వరదల సమయంలో ఇక్కడికి వచ్చిన సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు మళ్ళీ వర్షాకాలం సమీపిస్తున్నా ఎందుకు అమలు కావడం లేదని, సాక్షాత్తు భద్రాద్రి రాముడు నడియాడిన దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతంపై ఎందుకు సవతితల్లి ప్రేమ చూపెడుతున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ భద్రాచలంకు ఇచ్చిన హామీలన్నీ గాలిలో కట్టిన మేడలేనా అని, వర్షాకాలం సమీపిస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం వరద నివారణ ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. వరదల సమయంలో భద్రాచలం వచ్చి హామీలిచ్చి వెళ్ళారని, తరువాత రాష్ట్ర క్యాబినెట్ ద్వారా నిపుణుల కమిటీని వరద ప్రభావిత ప్రాంతాలకు పంపించారని, ఇక్కడికి వచ్చిన నిపుణుల కమిటీ పూర్తి స్థాయిలో నివారణ చర్యలకు కరకట్టను విస్తీర్ణాన్ని పొడిగిస్తూ పటిష్ఠ పరచాల్సి ఉంటుందని, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, దానికి క్యాబినెట్ ఆమోదించడం కూడా జరిగిందని, కానీ నెలలు గడుస్తున్న వర్షాకాలం సమీపిస్తున్నా ఇప్పటి వరకు ముందస్తు చర్యలు చేపట్టకపోవడంపై ఇక్కడ ప్రాంత ప్రజలు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం ప్రాంత ప్రజలను జలసమాధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లుగా కనపడుతుందని, ప్రభుత్వం అంటే ప్రజలను ఆపదలో ఆదుకునే విధంగా ఉండాలి కానీ ఇలా అబద్ధపు హామీలతో ప్రజలను నట్టేట ముంచకూడదని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం సీఎంగా ప్రకటించిన నిధులు విడుదల చేసి యుద్ధప్రాతిపదికన కరకట్టను పటిష్ఠం చేసే ఏర్పాట్లు, వరద నివారణ చర్యలు చేపట్టాలని వీరయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేలా రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరెళ్ళ నరేష్, బలుసు నాగసతీష్, బండం శ్రీనివాస్‌గౌడ్, గండేపల్లి హనుమంతరావు, సరెళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేలా సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమళ్ల రాము, కారుమంచి సతీష్, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమల రాణి, తదితరులు పాల్గొన్నారు.




## విత్తనాల షాపు వర్తకులకు నకిలీ విత్తనాలపై అవగాహన

### -అవగాహన కల్పించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో సుమారు 23 విత్తనాల షాపుల యజమానులకు మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ అనిల్‌కుమార్ సమక్షంలో నకిలీ విత్తనాలపై ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి వివరించారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఉన్న పోలీసుల దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. రైతులు కొనుగోలు చేసేటప్పుడు విధిగా రషీదు ఇచ్చి సంబంధిత రిజిస్టర్‌లో ఎంట్రీలు ఉండే విధంగా చూసుకోవాలని యజమానులను ఆదేశించారు. రైతులను నష్టపరిచే విధంగా ఎటువంటి చర్యలు చేపట్టిన సంబంధిత సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకుని పీడీయాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని విత్తన వ్యాపారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీ.ఐ నాగరాజురెడ్డి, ఎస్సైలు శ్రీకాంత్, మధుప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.2వేల నోటుపై బ్యాంకు అధికారులకు అవగాహన

### -అవగాహన కల్పించిన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో సుమారు 14 బ్యాంక్ బ్రాంచ్ అధికారులకు ఆర్‌బీఐ చేపట్టిన రూ.2వేల నోట్ ఉపసంహరణపై ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వివరాలను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఏఎస్పీ సమావేశంలో సమావేశం నిర్వహించారు. ఈ ఏఎస్పీ మాట్లాడుతూ .. బ్యాంకుకు వచ్చే వినియోగదారులకు విధిగా త్రాగడానికి మంచినీరు, ఎండ భారిన పడకుండా ఉండడానికి అవసరమైతే బ్యాంకుల ముందు డిపాజిట్లపై బ్యాంకులు అవలంబిస్తున్న విధివిధానాలు, ఆర్‌బీఐ మార్గదర్శకాలను ప్లెక్సీ రూపంలో ప్రజలు ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా బ్యాంకుల ముందర అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజురెడ్డి, ఎస్సైలు శ్రీకాంత్, మధుప్రసాద్, పాల్గొన్నారు.

## I ఆఫ్ 70కు తూట్లు పొడుస్తున్న రెవెన్యూ అధికారులు

### -దళిత సంఘం రాష్ట్ర నాయకుడు జెట్టి వెంకటరాజు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

ఏజెన్సీలోని 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ పక్క రాష్ట్రం నుండి వచ్చిన గిరిజనేతరులకు దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు భూ పట్టాలు మంజూరు చేయడాన్ని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సంఘ సమావేశం కే.దంతెనం గ్రామంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పక్క రాష్ట్రం నుండి వచ్చిన ఒక వ్యక్తికి దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు భూపట్టాలు చేశారని, దీనిపై ఆర్టీఐ చట్టం ప్రకారం వివరాలు అడిగినా ఇంతవరకు తనకు అందజేయలేదని రెవెన్యూ అధికారులు చేస్తున్న జాప్యాన్ని ఆయన తప్పుపట్టారు. సంబంధిత విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం, భిక్షం, పున్నం సావిత్రి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభకు తరలిరండి

### -ప్రజాగర్జన గోడపత్రాలు ఆవిష్కరించిన సీపీఐ పట్టణ కార్యదర్శి సునీల్

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు దేశ సమైఖ్యతకు సమగ్రతకు భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ ఆధ్వర్యంలో జూన్ 4న కొత్తగూడెం కేంద్రంలో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు జిల్లాలో ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు బహిరంగ సభ నిర్వహణ జరుగుతుందని బహిరంగ సభ నిర్వహణలో భాగంగా భద్రాద్రి సమస్యపై కూడా ప్రజా గర్జన వేదిక ద్వారా సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేస్తామని అన్నారు. జూన్ 4వ తేదీన జరిగే బహిరంగ సభలో సీపీఐ జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని ప్రజలందరూ జయప్రదం చేసి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, బత్తుల నరసింహులు, దొడ్డిపట్ల శివప్రసాద్, మారెడ్డి గణేష్, కొలిపాక శివ, జాడి వెంకట్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల దుమ్ముగూడెం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హర్షం వెలుబుచ్చారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు జేపీఎస్‌లు మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం వల్ల మా జీవితాల్లో వెలుగులు వచ్చాయని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులకు శుభవార్త !

*భద్రాచలం, ప్రభాతవార్త :*



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువత ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈ నెల 26న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎన్ లేబరేటరీస్ ఫార్మా కంపెనీలో టెక్నికల్ ట్రైనీలుగా పనిచేయుటకు 2022 -2023 సంవత్సరాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ/బైపీసీ నందు 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై 17-20 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులకు ఉద్యోగంతో పాటు బీఆర్ అంబేద్కర్ /తెలంగాణ యూనివర్సిటీలో ఉచితంగా డిగ్రీ చదివించబడునని, 10వ తరగతి ఆపైన ఐటిఐ (ఫిట్టర్/వెల్డర్, టర్నర్) బీఎస్సీ/ఎంఎస్సీ )కెమెస్ట్రీ జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్) చదివి వయస్సు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల గల వారికి సన్‌షైన్ హెల్త్ కేర్, ఈక్విటీ గ్రూప్ కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు, ఆధార్‌కార్డ్, కుల ధృవీకరణ, జిరాక్స్ సర్టిఫికేట్లతో ఈ నెల 26న ఉదయం 9గంటలకు ఐటిడిఏ భద్రాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆయన తెలుపుతూ పూర్తి సమాచారం కొరకు 8143840906, 8106141505 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## కమనీయం .. రమణీయం రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకుని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.




# గ్రామాలలో సమస్యలపై సమన్వయంతో కృషి

## -సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యంపై చర్యలు -మండల పరిషత్ సమావేశంలో తీర్మానాలు

మధిర,మే23(ప్రభాతవార్త)

గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పరిష్కరించేందుకు కృషిచేయాలని ఎంపిడివో షేక్‌సిలార్‌సాహెబ్, ఎంపిపి ఎం.లలిత కోరారు. మంగళవారం మధిర మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. పలు విభాగాలకు చెందిన అధికారులు వారివారి శాఖల ప్రగతిని వివరించారు. ఈసందర్భంగా జరిగిన చర్చలో బాగంగా పలువురు సర్పంచ్‌లు,ఎంపిటిసిలు వారి గ్రామాలు,ప్రాదేశిక ప్రాంతాలలో నెలకొన్న సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబందించి రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలను చేపట్టడం జరుగుతున్నదని ఎ.ఓ. డిఎన్‌కెశ్రీనివాస్ తెలిపారు. నకిలీవిత్తనాలు అమ్మకాలు జరుపకుండా ముందస్తు చర్యలను చేపట్టడం జరుగుతున్నదని, రైతులుకూడా లైసెన్స్ కలిగిన దుకాణాలలో మాత్రమే విత్తనాలను కొనుగోలుచేయాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్యచర్యలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్యఆరోగ్యశాఖ,పంచాయితీలు




సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ముందస్తు చర్యలను చేపట్టాలని ఎంపిటిసిలు జయరాజు,సర్పంచ్ మందడపు ఉపేంద్ర అధికారులను కోరారు. రానున్న విద్యాసంవత్సరానికి సంబందించి మండలంలో ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ నిర్దేశిత ప్రణాళిక మేరకు బడిబాటను చేపట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మెరుగైన ఫలితాల నేపధ్యంలో తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపే విధంగా ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతమైన పాత్రను నిర్వహించాలని ఎంఇవో వై.ప్రభాకర్ కోరారు.

బాలల సంరక్షణ కమిటీ ఎన్నిక : జిల్లా మహిళ,శిశు,వికలాంగులు,వృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో బాలల సంరక్షణకమిటీని ఎంపిపి మెండెంలలిత అధ్యక్షతన ఏర్పాటుచేసారు. ఖమ్మం చైల్డ్‌ప్రొటెక్షన్ విభాగానికి చెందిన ప్రతినిధి సోనీప్రమ్‌లీనాతో పాటు తహశీల్దార్ రాజేష్, ఎంపిడివో సిలార్‌సాహెబ్,డా.వెంకటేష్,వృద్వీ, సిడిపివో శారదశాంతి,ఎక్సైజ్ ఎస్‌ఐ శర్వాణి,లేబర్‌ఆఫీసర్ కోర్నిచందర్ కమిటీలో ఉన్నారు.

## ఆడబిడ్డలకు ప్రభుత్వ భరోసా 'కళ్యాణలక్ష్మి'



మధిర,మే23(ప్రభాతవార్త)

రాష్ట్రంలోని ఆడబిడ్డలకు అండగా తామున్నామన్న భరోసాతో ప్రభుత్వం అందిస్తున్న పెళ్ళికానుక కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ అని జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్ ఆధ్వర్యంలో 49మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీచేసారు. రాష్ట్రంలోని పేదమధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు పెళ్ళి ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్ధికభారంగా మారింద న్నారు. రాష్ట్రంలోని పేదింటి ఆడపిల్లలకు ఎటువంటి కష్టం కలుగకూడ దన్న ఆలోచనతో ప్రభుత్వం, సిఎం కెసిఆర్ కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాన్ని అమలుచేస్తూ లక్షలాదికుటుంబాల్లో ఆర్థికతోడ్పాటుకు కృషిచేసారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్దిపథంలో తీసుకువెళ్ళడంతో పాటు సంక్షేమపథక లను అమలుచేస్తూ దేశంలోనేరాష్ట్రం స్ఫూర్తిగా నిలుస్తుండడం గర్వకారణ మన్నారు. ఈకార్యక్రమంలో వ ఛైర్‌పర్సన్ మొండి తోకలత జయాకర్, ఎంపిపి మెండెం లలిత, ఆత్మఛైర్మన్ గుర్రం రామారావు,కౌన్సిలర్‌లు మైవిఅప్పారావు,మాధవి,గద్దలమాధురి తదితరులున్నారు.

## ఉద్యోగాలు లేక పెరుగుతున్న నిరుద్యోగం

ఎర్రుపాలెం ప్రభాతవార్త:



కేంద్రంలోని మోడి ప్రభుత్వం యువతను విస్మరిస్తుందని, సంవత్సరానికి కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని యువతకు ఎన్నికల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను గాలికి విదిలేసిందని, ఉద్యోగాలు లేక యువత నష్టపోతుందని, ఆ ధవలో నిరుద్యోగులు పెరుగుతున్నారని, బిజెపిని ఓడించటమే ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్యమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు విమర్శించారు. నాగలవంచ వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. చదువుకున్న యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సింది పోయి మోడీ ప్రభుత్వం భావితరాన్ని పూర్తిగా విస్మరిస్తుందని విస్మరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన పంట నష్టపరిహారం డబ్బులు వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్ట పరిహారం డబ్బులు రైతులకు అందించలేని ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భా ఉత్స వాలు జరుపుకోవడానికి డబ్బులు ఎలా వస్తాయో తెలపాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దివ్వల వీరయ్య, తేల్లప్రోలు రాధాకృష్ణ, గామాసు జోగయ్య, నసర్లి సంజీవరావు, షేక్ నాగులమీరా, దేవరకొండ రామకృష్ణ, తోట సాంబశివరావు, దూదిగం బసవయ్య, బుర్రి రవి, షేక్ మస్తాన్, కోటి సుబ్బారెడ్డి, నక్క పుల్లారావు, శ్యామలరావు, కొండపాటి గురవయ్య, కొండపాటి శివయ్య, మాదల మహేష్, పుచ్చకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎర్రుపాలెం ప్రభాతవార్త:



ఎర్రుపాలెం మండల కేంద్రంలో మంగళవారం ఎండిఓ ఆఫీస్ నందు పంచాయతీ కార్యద ర్శులను క్రమబద్ధీకరిస్తూ పంచాయతీ కార్యదర్శు లకు తగిన న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతోమంగళవారం ఎంపీడీఓ ఆఫీస్ నందు పంచాయతీ సెక్రటరీ అందరు కలిసి పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు తలుపు రాము, కార్యదర్శి వరికూటి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లు న్యాయ సమ్మతమైనదని, వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తూ ముఖ్యమంత్రికి మరీదు, కొండలరావు, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, పవన్, గోవర్ధరాజు, శ్రీనివాసరావు, కన్నెదార శ్రీనివాసరావు, మహేష్, రామకృష్ణారెడ్డి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీటీసీ నగ్గుర్తి కిషోర్‌బాబు, ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలి, స్థానిక ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, రైతు సమన్వయ సమితి ఎర్రుపాలెం కన్వీనర్ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాలశెట్టి తిరుపతిరావు, గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ రవి, తోటపల్లి బాలరాజు, దేవరకొండ చిరంజీవి, కలపాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



మధిర,మే23(ప్రభాతవార్త)

తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి రెగ్యూలరైజేషన్‌కు ఆమోదం తెలిపడం పట్ల సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ మంగళ వారం మండల పరిధిలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాలాభిషేకాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్‌ఛైర్‌పర్సన్ లింగాలకమల్ రాజ్‌ను కలిసి ప్రభుత్వంకు ధన్యవాదాలు తెలుపుతూ, తమ సమస్యల పరిష్కారానికి సిఎం సానుకూలంగా ఉన్నారన్న భరోసాను ఇచ్చి,అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేవస్థానం భూములు ఆక్రమణలను తొలగించిన ఈవో

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చెందిన భూములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరిసీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో ఉన్న విషయం విధితమే. ఈ భూముల్లో కొందరు వ్యక్తులు ఆక్రమించుకుని ఇండ్లు కట్టుకున్నారు. ఈ విషయమై కేసు వేయగా కోర్టు ఈ భూములు దేవస్థానానికి చెందినవేనని, ఆ భూములపై సర్వ హక్కులు దేవస్థానానికే ఉన్నాయని కోర్టు తీర్పునిచ్చి ఆక్రమణదారులు ఖాళీ చేయడానికి గడువు నిచ్చింది. ఇదిలా ఉండగా మరికొందరూ ఆక్రమణ దారులు నూతనంగా దేవస్థానం భూములు ఆవాసాలు ఏర్పాటు చేసుకోగా విషయం తెలుసుకున్న దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.రమాదేవి సంఘటన స్థలానికి చేరుకుని దేవస్థానం భూముల్లో ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సీసీ అనిల్‌కుమార్, దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

## భద్రాద్రి దేవస్థానంలో నిర్వహించే పనులకు ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త ::

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జూన్ 1,2023వ తేదీ నుండి మే 31,2024వ సంవత్సరం వరకు ఒక సంవత్సరం కాలమునకు గాను కాంట్రాక్ట్ పద్ధతిపై సేల్స్ ప్రసాదాల తయారీ, శ్రీస్వామి వారి నిత్య పూజల నిమిత్తం పూజా ద్రవ్యములు సరఫరా నిమిత్తం, ఆన్‌లైన్ చేయు నిమిత్తం అవసరమైన కంప్యూటర్లు, థర్మల్ ప్రింటర్స్ సరఫరా చేయుటకు గాను ఇ – ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరుతున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.రమాదేవి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇ –టెండర్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేదీ నేడు అనగా బుధవారం ఉదయం 11 గంటల నుండి టెండర్ దాఖలు చేయు చివరి తేదీ ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటల వరకు ఉండునని తెలియజేశారు. టెక్నికల్ బిడ్ తెరుచు తేదీ 26.05.2023 ఉదయం 11.30 గంటలకు, ఫైనాన్షియల్ బిడ్ తెరుచు తేదీ 26.05.2023 మధ్యాహ్నం 12 గంటలకు అని వెల్లడించారు. ఇతర వివరములకు హెచ్‌టీటీపీఎస్://టెండర్. తెలంగాణ.జీవోవి.ఇన్ అనే మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చునని, లేదా దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చునని తెలియజేశారు.

# 25న దిశ కమిటీ సమావేశం

ఖమ్మం, మే 23, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం పథకముల జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ సమావేశం ఈనెల 25న గురువారం ఉదయం 10 గంటలకు ఐడిఓసీ కార్యలయ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు (లోక్ సభ) ఛైర్మన్ దిశా కమిటీ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొనారు. ఈ స మావేశంలో సభ్యులు, అధికారులు సమీక్షా సమావేశానికి సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.




## గ్రంధె సాయికృష్ణకు సన్మానం

లక్ష్మీదేవిపల్లి, మే 23 - ప్రభాతవార్త:



ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెల్లోషిప్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో సివిల్స్‌లో 293వ ర్యాంకు సాధించిన సాయికృష్ణను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీనగర్‌కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి శాలువ కప్పి సత్కరించి స్వీట్లు తినిపించారు. ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

కొత్తగూడెం టౌన్, మే 23 - ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాల పురిటిగడ్డ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సారధ్యంలో వచ్చేనెల 4వ తేదీన ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగే ప్రజాగర్జన భారీ సభను జయప్రదం చేయాలని సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్‌లో సీపీఐ పట్టణ ముఖ్య నాయకులతో కలిసి ప్రజా గర్జన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. పోడు భూములకు పట్టాలు, దళిత గిరిజనులకు 3 ఎకరాల భూమి, నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలని, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని అదే విధంగా దళితబంధుతో పాటు అన్ని వర్గాల పేదలకు పేదల బంధు రూ.10 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని, డ్వాక్రా సంఘాల గ్రూపులకు రుణాలు మాఫీ చేసి పది లక్షల వరకు వడ్డీలేని రుణం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయకుమార్, పిడుగు శ్రీనివాస్, పి.సత్యనారాయణ, చారి, గద్దం ప్రభాకర్, సోమయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## నల్లబంగారు నేలలో మెరిసిన ముత్యం

లక్ష్మీదేవిపల్లి, మే 23 - ప్రభాతవార్త:


నల్లబంగారు నేలలో సాయికృష్ణ అనే ముత్యం మెరిసింది. సివిల్ సర్వీసెస్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సివిల్ సర్వీసెస్ సాధించడం తన చిరకాల స్వప్నం అని, కలలు కనడం, వాటిని సాకారం చేసుకోండి అనే అబ్దుల్‌కలాం మాటలకు ప్రేరణ పొంది తాను కూడా అదే పట్టుదలతో మూడు సంవత్సరాలు కష్టపడి సివిల్ సాధించానని సాయికృష్ణ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు.



# దాడి చేసి ఇంట్లో ఉన్న నగదును ఎత్తుకెళ్లారు

- మాకు రక్షణ కల్పించండి...
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

సుజాతనగర్, మే 23 - ప్రభాతవార్త:



అకారణంగా మా మానాన మేం బ్రతుకుతుంటే మాపై దాడికి పాల్పడి కొట్టడంతో పాటు దుర్భాషలాడుతూ ఇంట్లో ఉన్న నగదును ఎత్తుకెళ్లారంటూ బాధితురాలు సుజాతనగర్ పోలీసులను ఆశ్రయించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని బేతంపూడి రైల్వేస్టేషన్ పంచాయతీ బేతంపూడి గ్రామ శివారులో తన ఇంటి స్థలం 4 గుంటల భూమిలో బానోత్ నాగమణి, భర్త కస్నాలు కిరాణా షాపు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. అయితే తమ షాపుపై, తమపై అదే గ్రామానికి చెందిన బానోత్ పోమ్య, రమేష్, అమర్‌సింగ్ అనే ముగ్గురు వ్యక్తులు దాడి చేశారని, తన భర్త బానోత్ కస్నాపై కర్రలతో, రాడ్‌లతో, మారణాయుధాలతో దాడి చేసి కొట్టడంతో నా భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడని, ప్రస్తుతం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అదే విధంగా తనపై కూడా దాడి చేసి దుర్భాషలాడుతూ కొట్టారని, నిన్ను, నీ భర్తను, నీ కుటుంబాన్ని చంపేస్తామంటూ వారు బెదిరింపులకు పాల్పడ్డారని, సదరు ముగ్గురు వ్యక్తుల వల్ల తమకు ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని, సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని బాధితురాలు నాగమణి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.



## 29న ఇంటర్మీడియట్ మొదటిసంవత్సరానికి గాను స్పాట్ కౌన్సిలింగ్

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త :

2023 -24 విద్యాసంవత్సరానికి గాను ఈఎంఆర్ఎస్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి గాను మిగిలిన సీట్ల అడ్మిషన్ స్పాట్ కౌన్సిలింగ్ అమ్మాయిలకు ఈ నెల 29 ఉదయం 10 గంటలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఈఎంఆర్ఎస్ చర్ల పాతశాల (భద్రాచలం)లో జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో జాయిన్ అవ్వడానికి గిరిజన విద్యార్థులు మాత్రమే అర్హులని, 2022 -2023 విద్యాసంవత్సరం ఏప్రిల్ 2023లో పాస్ అయిన వారు మాత్రమే అర్హులని, పాసైన వారిని మాత్రమే కేటాయించడం జరుగుతుందని, విద్యార్థులు తమకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లుతో హాజరు అవ్వాలని తెలియజేశారు. స్పాట్ కౌన్సిలింగ్ ఎస్ఎస్ఎస్ జీపీఏ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని, విద్యార్థులు తమకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో హాజరై స్పాట్ కౌన్సిలింగ్ సమయంలో అన్ని సర్టిఫికేట్లు సమర్పించాలని అన్నారు. విద్యార్థులు తమ యొక్క టీసీ, స్టడీ, క్యాస్ట్, ఫిజికల్ ఫిట్నెస్, ఆన్‌లైన్ ఎస్ఎస్‌సీ మెమో సమర్పించాలని అన్నారు.



ఈఎంఆర్ఎస్ గండుగులపల్లి కళాశాలలో ఎంపీసీ 14, బైపీసీ 9, సీఈసీ 11, మొత్తం 34 సీట్లు ఈఎంఆర్ఎస్ గండుగులపల్లి పాల్వంచ కళాశాలలో ఎంపీసీ 17, బైపీసీ 11, సీఈసీ 27, మొత్తం 55 సట్లు కలవని ఆయన తెలుపుతూ ఇంకా ఏమన్నా వివరాల కొరకు ఈఎంఆర్ఎష్ గండిగులపల్లి ప్రిన్సిపల్ ఫోన్ నెంబర్ 9948933010, ఈఎంఆర్ఎస్ పాల్వంచ ప్రిన్సిపల్ ఫోన్ నెంబర్ 8317556834, ఈఎస్ఆర్ఎస్ చర్ల/భద్రాచలం ప్రిన్సిపల్ ఫోన్ నెంబర్ 9701495907 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

### జన జాతీయ ఖేలో మహోత్సవ్

# జాతీయ పోటీలకు దుమ్ముగూడెం క్రీడాకారిణి ఎంపిక

- ఒడిస్సాలోకి భువనేశ్వర్‌లో జరిగే అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన దుమ్ముగూడెం మండల వాసి పాయం కుమారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

ఆ క్రీడాకారిణి ఏజెన్సీలోని నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టి పెరుగుపందెంలో మక్కువతో రాణిస్తూ తన ప్రతిభను చాటుతూ ఇప్పటికే అనేక పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్రంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న దుమ్ముగూడెం మండలం మారుమూల ఆదివాసీ గ్రామమైన కోయనర్సాపురం గ్రామానికి చెందిన పాయం కుమారి అనే క్రీడాకారిణి జూన్ నెలలో ఒడిస్సాలో జరిగే జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. జూన్ నెల 9 నుండి 12 వరకు ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో జరిగే మొదటి జన జాతీయ ఖేల్ మహోత్సవ్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ పాయం కుమారిని ఎంపిక చేసింది. ఆ అథ్లెటిక్స్ పోటీలలో 200ల మీటర్ల పరుగు పందెం పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాయం కుమారి పాల్గొననుంది. గతంలో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రాష్ట్రం నుండి జాతీయ స్థాయి వరకు పలు అంతర్జాతీయ పోటీల్లో కూడా 10 కేఎం పరుగు పందెంలో పాల్గొని తన ప్రతిభను కనపరిచింది. నిరుపేద కుటుంబానికి చెందిన పాయం కుమారి ప్రస్తుతం వేములవాడలోని వారియర్స్ స్పోర్ట్స్ అకాడమీలో కోచింగ్ తీసుకుంటూ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేందుకు తన ప్రతిభను మెరుగుపరచుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తుంది. ఒడిస్సాలో జరిగే జాతీయ అథ్లెటిక్స్ పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి ఏజెన్సీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఈ ప్రాంత వాసులు ఆశిస్తున్నారు.





# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టును ప్రవేశపెట్టాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, మే 23 - (ప్రభాతవార్త): తుంగతుర్తిలో న్యాయవాది యుగేందర్‌పై ఎమ్మెల్యే అనుచరులు, బీఆర్ఎస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికార పార్టీ ఆగడాలు ఎక్కువవుతున్నాయని, తుంగతుర్తిలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రోద్బలంతో బీఆర్ఎస్ గుండాలు కర్రలు, రాళ్లతో దాడి చేసి కారును ధ్వంసం చేసి హత్యాయత్నం చేశారని, బాధితుడు స్టేట్‌మెంట్ రికార్డు చేయకుండా కేసు నమోదు చేయడం మానవ హక్కుల ఉల్లంఘన అవుతుందన్నారు. ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు పెరిగిపోయాయని, వాటిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు చట్టంను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేతిని కేమారి, ఎర్రంశెట్టి రాజేశ్వరి, అల్లకొండ శరత్, సందేల సందీప్‌లు పాల్గొన్నారు.




## కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

చండ్రుగొండ, మే 23 - (ప్రభాతవార్త):



మండలంలోని వెంకట్యాతండా పంచాయతీలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని మంగలవారం ప్రారంభించారు. సర్పంచ్ గుగులోత్ బాలాజీ నాయక్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి సమస్యతో బాధపడే వారికి ఈ శిబిరాల ద్వారా ఉచితంగా కళ్లజోడుతో పాటు శస్త్రచికిత్సలు కూడా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కిరణ్‌కుమార్, కంటి వైద్యులు రఘునందసాయిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, ఆప్తాలమెట్రిక్ రేఖన, డీఈవో నీలిమ, సునీత, ఎంఎల్‌హెచ్‌పీ రమ్య, ఆశాలు సరోజిని, రమాదేవి, సోనా, సునీత, నీలావతి, మంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ

కొత్తగూడెం, మే 23 - (ప్రభాతవార్త):



చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారం చేసుకొని పొట్ట పోసుకునే చిరు వ్యాపారులు ఎండ తీవ్రతను తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతూన్నరన్న విషయాన్ని గ్రహించిన చేతన ఫౌండేషన్ సభ్యులు మంగళవారం ఎంజీరోడ్ పోస్టాఫీస్ సెంటర్లలో గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేతన ఫౌండేషన్ సేవకుడు, టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీస్ మాట్లాడుతూ... చేతన ఫౌండేషన్ సేవలు ఖండాంతరాలు దాటి ప్రతి పేదవాడికి వారి చేస్తున్న సేవలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రవీణ్‌కుమార్, సూరిబాబు, హృతిక్ కుమార్, కనకలక్ష్మీ, శ్రీనివాస్, మేడి ఐజయ్యలు పాల్గొన్నారు.

## ఒలంపిక్ అబ్జర్వర్‌గా పుట్టా శంకరయ్య

కొత్తగూడెం స్పోర్ట్స్, మే 23 - (ప్రభాతవార్త):



జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియంలో రెండవ రోజు సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ద్వారా జిల్లా ఒలంపిక్ అబ్జర్వర్‌గా పుట్టా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రెండవ రోజు జిల్లాస్థాయి సీఎంకప్ క్రీడలకు ఆయన ముఖ్య అతిథిగా పాలనఒగని క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇసూనత మట్టిలో మాణిక్యాలను వెలికితీసే క్రమంలో సీఎం కప్ 2023 క్రీడలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. అందులో భాగంగా గ్రామీణ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహిస్తుందని, క్రీడల్లో మన జిల్లాకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక స్థానం ఉందని, ఇంతటి పేరు ఉన్న మన జిల్లాను రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి మన జిల్లాకు మంచిపేరు ప్రఖ్యాతలు తేవాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటనారాయణ, యుగంధర్, పవన్, రామారావు, వెంకటేశ్వర్లు, వీరభద్రం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించాలి

చుంచుపల్లి, మే 23 - (ప్రభాతవార్త):



ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు నిరఇనమంచాలని, ఎండ తీవ్రతను బట్టి, నర్సరీల్లో నెట్‌లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, మొక్కలకు ఎండ తగలకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని చుంచుపల్లి మండల కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్ అన్నారు. మండలంలోని వెంకటేశ్వరకాలనీలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి మాట్లాడి ఆయన దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి దృష్టికి నీటి సమస్యను తీసుకెళ్లారు. సర్పంచ్ రతన్ నాయక్, ముక్తి సరస్వతి, గ్రామ సెక్రటరీ వసంత, బిల్ కలెక్టర్ సంంపత్ కుమార్, పంచాయతీ కో ఆప్షన్ మెంబర్ బట్టు జాన్, తెరాస నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రమట్టి అక్రమ తవ్వకం, అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి

ములకలపల్లి, మే 23 (ప్రభాతవార్త) : ములకలపల్లి మండలంలో ములకలపల్లి ఫారెస్ట్ బీట్‌లో ఎర్రమట్టి అక్రమ తవ్వకం, అక్రమ రవాణా చేసినట్లు గత కొద్దిరోజులుగా పలు పత్రికల్లో వార్తలు వస్తున్నా ఈ వ్యవహారంలో సంబంధిత ఎఫ్‌డీవో హస్తం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు ఉన్నాయని ఆదిమ ఆదివాసీల సంక్షేమ, హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం బాబూరావు, డివిజన్ అధ్యక్షులు పూకే ముత్తేశ్వరరావు, రాష్ట్ర నాయకులు భిక్షందొర, పద్దం నాగరాజు, సోయం కృష్ణ, సోయం బాలకృష్ణలు డిమాండ్ చేశారు. ఇంత పెద్దమొత్తంలో అడవి మధ్యలో క్వారీ ఏర్పాటు చేసి దమ్మపేట, పాల్వంచ, ములకలపల్లి మండలాలకు ఎర్రమట్టి అమ్మకాలు జరుపుతున్నా కంచె చేను మేసినట్లు ఆ అధికారులపై ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు జరిగిన అమ్మకాలు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధమున్న అధికారులను తొలగించి క్రిమినల్ కేసులు పెట్టాలని హెచ్చరించారు.



## కరెంట్‌షాక్‌తో గేదె మృతి

సుజాతనగర్, మే 23 - (ప్రభాతవార్త):



మండలంలోని సుజాతనగర్ పంచాయతీ గొల్లగూడెం గ్రామానికి చెందిన జంగిలి సర్వయ్యకు చెందిన గేదె కరెంట్ షాక్ తగిలి మంగళవారం మృతి చెందింది. సుజాతనగర్ గ్రామ పంచాయతీలోని కాపు భద్రాచెరువు కింద ఉన్న పంట పొలాల్లో గాలి దుమ్ములకు రెంట్ స్తంభంపై ఉన్న ఇన్సులేటర్ పగిలి కరెంట్ తీగ కిందపడి ఉండటంతో ప్రమాదశాత్తు మేతకు వెళ్లిన గేదెకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని రైతు వాపోతున్నాడు. జీవనాధారమైన గేదె చనిపోవడంతో దు:ఖంతో కుమిలి పోతున్నాడు. వెంటనే ప్రభుత్వం స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నాడు.

## రేవంత్‌ని కలిసిన ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెం టౌన్, మే 23 - (ప్రభాతవార్త): హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, కాంగ్రెస్ నాయకఉలు కొండం వెంకన్నగౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో జరుగుతున్న రాజకీయ సమీకరణాల కోసం వివరించారు. కొత్తగూడెం పర్యటన చేయాలని ఎడవల్లి కృష్ణ కోరారు. ఖచ్చితంగా వస్తానని ఆయన హామీ ఇచ్చారు.



# కష్టాల కడలిలో అన్నదాతలు

**సురకంటి వేణు,కౌలురైతు,మల్లెలమడుగు**
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్‌లు అందుబాటులో లేకపోవడంవల్ల అకాలవర్షాలకు నానా తంటాలు పడుతున్నాం.

-తగ్గిన యాసంగి ధాన్యం దిగుబడులు

-ప్రకృతి వైపరీత్యాలకు అతలాకుతలం



**అశ్వాపురం,మే23,ప్రభాతవార్త.**
ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో,పండించిన పంట చేతికొస్తుందో లేదోనని అన్నదాతలు దిగులు చెందుతున్నారు. మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన తుమ్మలచెరువు ఆయకట్టు కుందారం,కట్టుకాలువ కింద రెండువేల ఎకరాలలో అన్నదాతలు జనవరిలో యాసంగి వరిసాగు చేశారు. సాధారణంగా ఖరీఫ్‌కన్నా రబీలో (ఆరుతడి వల్ల)పంట దిగుబడి పెరుతుందనేది వాస్తవం. అందుకనే కొంతమంది రైతులు,కౌలురైతులు రబీసాగుపై ఎక్కువ దృష్టి సారిస్తారు. ఈ సంవత్స రం రైతుల ఆశలు అడియాసలయ్యాయి. ఖరీఫ్‌లో ధాన్యం దిగుబడి పెరిగి,రబీలో తగ్గింది.దానికి తోడు వరికోతలు ప్రారంభించినప్పటి నుండి అకాల వర్షాలు,ఉరుములు మెరుపులతో గాలిదుమ్ములు తోడవ్వడంతో వరికోస్తామో లేదోననే అందోళన రైతులకు కలిగింది.రైతులు మోచ తుఫాన్ గండం తప్పిందిలే అనుకుంటున్న సమయంలో రోజు క్రమం తప్పకుండ సాయంత్రం వేళలో గాలిదుమారంకు తోడు చెదురుమదురు వర్షం పడటంతో కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని ఉదయం ఆరబెట్టడం,సాయంత్రం కాగానే మరల ధాన్యాన్ని రాశి చేయడం రైతుల దినచర్యగా మారింది.దీంతో శాతానికివచ్చిన ధాన్యం కూడా శాతం పెరుగుతుండటంతో ఏమిచేయాలో పాలుపోని స్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు.సోమవారం రాత్రి అకస్మాత్తుగా ఉరుములు,మెరుపులతో భారీవర్షం కురవడంతో చీకట్లో ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతులు పడ్డ అవస్థలు వర్ణనాతీతం.తీరా ధాన్యం కాంటాలు అయ్యాక మిల్లర్లు ఎంతకోత పెడతారోననే దిగులుతో సతమతమవుతున్నారు.



వ్యవసాయాధికారులు సకాలంలో ధాన్యం తేమశాతం చూడటం లేదు.ఆరినధాన్యం మళ్ళీ మళ్ళీ ఆరబెట్టాల్సి వస్తోంది .ప్రస్తుత ఎండలకు నాలుగురోజుల్లో ధాన్యం శాతానికి వచ్చినా సకాలంలో కాంటాలు కాకపోవడం,లారీలకు ఎత్తకపోవడం వల్ల జాప్యంజరిగి నష్టం వాటిల్లుతోంది.ధాన్యం ఆరబెట్టేందుకు కిందపరిచే టార్పాలిన్‌లు రైతులు ఏర్పాటు చేసుకుంటే,పైన కప్పేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని కోరుతున్నాం.

# త్వరితగతిన ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను పూర్తి చేయాలి

## - కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



**కొత్తగూడెం, మే 23 - ప్రభాతవార్త:**
ఉప ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు 24 జిల్లాల్లో న్యూట్రి కిట్లు పంపిణీ, కంటి వెలుగు కేంద్రాలు నిర్వహణ, ఉప ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడీవోసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరన అనుదీప్ పాల్గొన్నారు. అనంతరం వైద్యాది. కారులతో ఉప ఆరోగ్య కేంద్రాలు ప్రగతి, రామవరం మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో రకనత నిధి కేంద్రం ఏర్పాటు, నియోజకవర్గ కేంద్రాల్లో సదరం క్యాంపులు నిర్వహణ, కంటి వెలుగు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు తదితర అంశాలపై వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో చాతకొండ, త్రీ ఇంక్లైన్, పెనుబల్లి, విద్యానగర్, బాబూ క్యాంపులలో నిర్మిస్తున్న ఉప ఆరోగ్య కేంద్రాల పనులను జూన్ 15వ తేదీ నాటికి పూర్తి చేసి వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 4,45,703 మందికి కంటి వెలుగు కేంద్రాలు పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. 435 వార్డులు, 111 వార్డుల్లో కంటి వెలుగు కేంద్రాల ద్వారా పరీక్షలు నిర్వహించామని, 26 పంచాయతీల్లోను, 2 వార్డుల్లోను కంటి వెలుగు కేంద్రాలు జరుగుతున్నట్లు చెప్పారు. 90,429 మందికి రీడింగ్ కంటి అద్దాలు, 54,386 మందికి ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు పంపిణీ చేయాల్సి ఉండగా 40,430 మందికి పంపిణీ చేశామని, మిగిలిన 13,956 మందికి పంపణీ చేయాల్సిన ఉన్నట్లు చెప్పారు. ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, ప్రభుత్వ ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ కుమారస్వామి పాల్గొన్నారు.

# “మా భూమి మాకివ్వండి లేదా బస్సులు నడపండి”

**కోట్ల విలువచేసే బస్టాండ్ స్థలాన్ని కబ్జాచేసిన ఆర్టీసి**

**అక్కరకురాని బస్టాండ్‌తో ప్రజల ఇక్కట్లు**

**మృతదేహాలకు నిలయంగా దమ్మపేట బస్టాండ్**



**దమ్మపేటరూరల్,మే 23 ప్రభాతవార్త :**
కోట్ల రూపాయల విలువ చేసే దమ్మపేట బస్టాండ్ నేడు అక్కరకురాని స్థితిలో దర్శనం ఇస్తుంది. ఆనాడు 1994 లో అప్పటి దమ్మపేట సర్పంచ్ స్వర్గీయ కక్కిరాల ధర్మలింగం చేసిన కృషి ఫలితానికి అర్ధంలేకుండా పోయింది. పార్టీలకు అతీతంగా నాటి సత్తుపల్లి శాసనసభ్యులు జలగం ప్రసాదరావు తో 1994 లోనే దమ్మపేట ప్రయాణీకులకు అసౌకర్యం కలగకూడదనే నేపధ్యంలో ఇక్కడ బస్టాండ్ ను నిర్మించడం జరిగింది. అందుకు కావాలసిన 4ఎకరాల పట్టాభూమిని ధర్మలింగం వద్ద పంచాయితీ కార్యాలయంలో పనిచేసే మహ్మద్ లతీఫ్ నుండి ,ప్రజా సౌకర్యార్ధం ఉచితంగా సేకరించారు. అట్టి స్థలంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. ఐతే ఇది ఉపయోగకరంగా లేదని చెప్పడానికి ఎవరూ ముందకురారు. ఎందుకంటే రాష్ట్రీయ రహదారి ఖమ్మం నుండి రాజమండ్రి వరకు వయా మందలపల్లి, అశ్వారావుపేట ద్వారా వెళ్ళే ప్రతి బస్సును ఆనాడు కొంతకాలం వరకు రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న దమ్మపేట బస్టాండ్ కు త్రిప్పిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు వివరిస్తున్నారు. కాల క్రమేణ ఎవరూ పట్టించుకోక పోవడం, అటు తర్వాత రాష్ట్ర రహదారి ప్రక్కనే బస్టాండ్ కావాలని మందలపల్లి గ్రామప్రజలు పట్టుబట్టడంతో అక్కడ కూడా నాటి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు హయాంలో నిర్మించడం వంటి పలుకార్యక్రమాలు జరిగాయి. ఇదంతా పాఠకులకు తెలిసినప్పటికీ ఇప్పుడెందుకు గుర్తు చేయాల్సి ఉందంటే.... ఇక్కడ భూములు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి.



బస్టాండ్ ఆవరణం మొత్తం పిచ్చి మొక్కలతో , మందుబాబులతో ప్రతతి నిత్యం దర్శనం ఇస్తుంది. పైగా పట్టణానికి అతి చేరువలో ఉండటంతో కబ్జా దారులకన్ను ఈ స్థలం పై బడింది. కోటానుకోట్ల విలువచేసే ఈ బస్టాండ్ ఆవరణలో ఏ రాత్రికి రాత్రో పాకలు లేదా, ఆక్రమణలు జరిగాయో అనుకుంటే , ఆతర్వాత ప్రభుత్వం కానీ , అధికారులు గానీ ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి ఉంది.

**కోట్ల విలువ చేసే స్థలం మాదే... మాకివ్వండి లేదంటే బస్సులు నడపండి :.“**

ఆనాడు దమ్మపేట ప్రజలు రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న మందలపల్లి క్రాస్‌రోడ్‌కు వెళ్ళి ప్రయాణం కోసం బస్సులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. కాబట్టి స్థానిక గ్రామ పెద్దల కోరిక మేరకు , ప్రజా ఉపయోగార్ధం కోట్ల విలువచేసే భూమిని మా తండ్రి లతీఫ్ ఆర్టీసికి ఉచితంగా ఇచ్చారు. ఈ స్థలం ద్వారా ఆర్టీసి సంస్థ ఆదాయం పొందుతుంది. షాపులకు అద్దెలకు ఇచ్చి ప్రతినెలా ఆర్థిక లబ్ది పొందుతుంది. సెల్‌ఫోన్ టవర్స్ నిర్మాణానికి లీజుకు ఇచ్చి కొంతవరకు లాభం పొందుతుంది. పట్టణానికి నడి సెంటర్లో ఉన్న ఈ స్థలం ద్వారా ఆర్థిక లాభాన్నిగడిస్తూ, ప్రజలకు అక్కరకు రాకుండా ఉంటే మేము ఉచితంగా భూమిని ఇచ్చిన ఫలితం ఏముంది. వస్తే బస్సులు బస్టాండ్‌కు రావాలి. లేదా ఇక్కడ బస్టాండ్ అవసరం లేదనుకుంటే మా స్థలాన్ని మాకు తిరిగి అప్పగించండి. లేనిని పక్షంలో న్యాయబద్ధమైన రీతిలో ముందకు పోవాల్సి ఉంటుందని ” భూ యజమాని తన ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**మృతదేహాలకు నిలయం :**

గత నెల రోజులక్రితం బిక్షాటన చేసే ఓ అనాధ వృద్దుడు ఇదే బస్టాండ్ లో కాలం చేయడంతో ఈ బస్టాండ్ ఆవరణ మృతదేహాలకు నిలయంగా మారిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. నిత్యం మందుబాబులతో రద్దీగా ఉండే ఈ బస్టాండ్ లో రోజుకో వివాదం తలెత్తుతుంది. బస్టాండ్ చుట్టూ పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో రాత్రి సమయంలో అశ్లీల కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మందుబాబులు తాము తీసుకున్న మందుబాటిల్స్‌తో ఈ ప్రాంతమంతా భయానకంగా మారుతుంది. దీనిపై శ్రద్ద లేనప్పుడు ఆర్టీసి అధికారులు పట్టించుకోనప్పుడు ఇళ్లు లేని నిరుపేదలు ఎందరో ఉన్నారు. వారు ఆక్రమించినట్లైతే తొలగించడం కష్టతరమైన పనేకదా అని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

**ప్రజలు ఆదరిస్తారు :**

పరిశుభ్రంగా చేసి, ప్రతినిత్యం బస్సులు వస్తున్నట్లైతే ప్రజాధరణ తప్పకుండా ఉంటుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఎందుకంటే మహిళలు, విద్యార్థులు, వృద్దులు ఇలా అనేకమంది ప్రస్తుతానికి ఆటోలను ఆశ్రయిస్తున్నారు. బస్టాండ్ లోకి బస్సులు రావడం లేదని కార్లు, ద్విచక్రవాహనాలకు అలవాటుపడ్డారు. కొంతకాలం బస్సులు యధావిదిగా వస్తే ఆధరణ తప్పకుండా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. మండల కేంద్రానికి పెద్దగొల్లగూడెం, చిన్నగొల్లగూడెం, అప్పారావుపేట,మల్కారం,పట్వారిగూడెం,ఇలా అన్ని గ్రామాలనుండి ప్రజలు చేరుకునే అవకాశం ఉంది.అదీ గాక కొత్తగూడెం జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి పరిమితంగా బస్సుల సౌకర్యం ఉంది. ఇలా రాజమండ్రి నుండి భద్రాచలం వరకు డబుల్ రోడ్ పై బస్సులను అతి చక్కగా రూట్ వేస్తే చక్కని ఆదాయం వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇక్కడినుండి ఉదయం ఆరుగంటలకే విజయవాడ ఎక్స్‌ప్రెస్, రాత్రి సమయంలో హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్,లు గతంలో ఉండేవి. చాలా రద్దీగా ఉండేవి.

ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, లేదా జడ్పిటిసి, సర్పంచ్, యంపిపి, వంటి ప్రజా ప్రతినిధులు గ్రామాభివృద్ధికోసం పాటుపడాలని, లేని పక్షంలో భూ దాతకు బస్టాండ్ భూమిని అప్పగించాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

# సీఎం కేసిఆర్, మంత్రి పువ్వాడలను విమర్శిస్తే సహించం

## లింగాల కమల్‌రాజ్, జెడ్పి చైర్మన్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మంలో కొందరు దిక్కు ముక్కు లేనోల్లు ముఖ్యమంత్రి కేసీఆర్ మీద, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వాళ్లను చూసి వాళ్ల అనుచరులు తోక గాల్లు పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం మీ స్థాయికి తగదని, మీ స్థాయిని తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్ హితువు పలికారు. మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. కేసీఆర్‌ని గద్దె దింపుతాం అని పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని, భవిష్యత్‌లో ఒరిగేది ఏమి లేదని గుర్తుంచుకోవాలని అన్నారు. రాజకీయాలు అంటే విలువలు ఉండాలి, నిబద్ధతి ఉండాలి అని అన్నారు. జిల్లాలో రాజకీయ చైతన్యం నింపిన పువ్వాడ కుటుంబంకు ఓ చరిత్ర ఉందన్నారు. స్థాయిని మరిచి విమర్శలు చేయడం సిగ్గుచేటని, మా ఒర్పును చేతకాని తనం అనుకుంటే దాని పర్యవసానంగా చవి చూస్తారని హెచ్చరించారు.



అనంతరం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. అయ్యా విజయ్‌బాబు, మీరు బ్యాంక్ చైర్మన్‌గా ఉన్న కాలంలో ఏం చేశారో మాకు తెలుసు, నోరు తేరిస్తే మీరు తలకాయ ఎక్కడ పెట్టుకుంటారో ఆలోచించుకోండి అని అన్నారు. బ్యాంక్ డబ్బులు, రైతుల సొమ్ముతో మీరు విదేశాల్లో భోగాలు అనుభవించి, విలాసమైన టూర్లు వేసి, ఏం ఏం చేశారో మాకు తెలుసని, కల్లుబుల్లి మాటలు ఆపకపోతే మేము కూడా నోరు తెరవాల్సి వస్తుందని, జాగ్రత్త అని హెచ్చరించారు. అడ్రెస్స్ లేని మీ నాయకుడిని చూసి చంకలు గుద్దుకొకండి, మీ బాగోతం మీ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి బాగోతం అన్ని బయట పెడతామన్నారు. నాణ్యతలోపంతో కాంట్రాక్టలు చేసి, ముఖ్యమంత్రి కేసీఆర్‌ని అడ్డుపెట్టుకుని వందల కోట్ల రూపాయాలు సంపాదించి అనుభవిస్తున్నావని అది కేసీఆర్ దయవల్లే అని గుర్తుంచుకోవాలన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## -టౌన్ ఏసీపీ గణేష్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఖమ్మం టౌన్ ఏసీపీ పీవీ గణేష్ హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ ఆదేశాల మేరకు రైతులకు విక్రయించే విత్తనాలు, ఎరువులు నాణ్యత ప్రమాణాలను పాటించేలా మంగళవారం నగరంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణ యజమానులు, డీలర్లతో ప్రత్యేక సమావేశం ప్రైవేటు బడ్జెట్ హోటల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలన్నారు. అధీకృత విత్తన, ఎరువల డీలర్లు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి నడుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన విత్తనాలను విక్రయించాలని సూచించారు. నకిలీ



విత్తనాల విక్రయాలు అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులతో విస్తృతస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు కూడా కొత్త వ్యక్తులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులను నమ్మి ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయరాదని, వ్యవసాయ శాఖ ధ్రువీకరించిన వ్యాపారుల వద్దనే నాణ్యమైన విత్తనాలు, ఎరువుల లభిస్తాయన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు ఎవరైన విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు సత్యనారాయణ, స్వామి, శ్రీహరి, ఫర్టిలైజర్ దుకాణాల అధ్యక్షుడు నాగేందర్, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.



# మా దేవుడు మీరే మాష్టారూ ...!

## -ఫిజిక్ట్ లెక్చరర్ వినయ్ ట్రాన్స్‌ఫర్ నిలుపుదల చేయాలంటూ విద్యార్థుల ర్యాలీ

## -దుమ్ముగూడెం కళాశాలలో విద్యార్థుల పాలిట దేవుడిగా మారిన లెక్చరర్ వినయ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :: ఆ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆ అధ్యాపకుడంటే ఎంతో ప్రేమ, అభిమానం, గౌరవం అటువంటి లెక్చరర్‌కు ట్రాన్స్ ఫర్ అవ్వడంతో విద్యార్థుల్లోని పట్టలేని దుఃఖం కలిగి ఆ లెక్చరర్‌ను ట్రాన్స్ ఫర్ చేయాలంటే తిరిగి మా కాలేజీలోనే ఉంచాలంటూ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసిన సంఘటన దుమ్ముగూడెం మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే దుమ్ముగూడెం జూనియర్ ప్రభుత్వ



కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్న వినయ్ అనే అద్యాపకుడు విద్యార్థులను ఎంతో ఆకర్షించాడు. చదువుల్లోను, క్రమశిక్షణలోను, ఆటపాటల్లోను, విద్యార్థులను ఎంతో తీర్చిదిద్ది తమ ఆరాధ్య దేవుడిగా మారారు. ఇటీవల వినయ్‌కు బదిలీ అయ్యింది. ఆ బదిలీ అవ్వడాన్ని జీర్ణించుకోలేని విద్యార్థులు మంగళవారం దుమ్ముగూడెం గ్రామం నుండి లక్ష్మీనగరం గ్రామం వరకు ఫ్లెక్సీని పట్టుకుని ర్యాలీని నిర్వహించారు. రావాలి .. రావాలి .. ఫిజిక్స్ సార్ తిరిగి కాలేజీకి రావాలి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు ఫిజిక్స్ లెక్చరర్‌గాపనిచేస్తున్న వినయ్ సార్ వలన ఎంతో మంది విద్యార్థులు ఆయన ప్రతిభను చూసి దుమ్ముగూడెం ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నారని విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పుతూ తల్లిదండ్రుల కంటే మిన్నగా విద్యార్థులను ప్రేమ, ఆప్యాయాలతో పలకరిస్తూ నిత్యం మా కళ్ళముందు ఉండే అధ్యాపకుడు ఇకపై మా కాలేజీలో పనిచేయడం లేదనే వార్తను జీర్ణించుకోలేకపోతున్నామంటూ తమ ఆవేదనను వెలుబుచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా దుమ్ముగూడెం ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తూ విద్యార్థులతో పాటు పలువురు గ్రామస్తుల మన్ననలు పొందిన వినయ్ ఇటీవల బదిలీ అయ్యారు. గతంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు నటించిన విశ్వరూపం సినిమాలోని లెక్చరర్ పాత్రకు పోలిక దగ్గరగా ఉన్న ఫిజిక్స్ లెక్చరర్ వినయ్ ప్రవర్తన విద్యార్థులను ఆకట్టుకుంది. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అధ్యాపకుడు వినయ్ ట్రాన్స్ ఫర్‌ను నిలుపుదల చేయాలంటూ దుమ్ముగూడెం జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కల్లూరి అన్వేష్, పొడియం సంతోష్, తెల్లం శ్రీనుబాబు, మడకం పద్మ, మడకం రమాదేవీ, తెల్లం భవానీ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# కలెక్టర్‌ను మర్యాధ పూర్వకంగా కలిసిన శిక్షణా కలెక్టర్

ఖమ్మం, మే 23, ప్రభాతవార్త:



2022 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శిక్షణా కలెక్టర్ మయాంక్ సింగ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఐడిఓసీలో కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ వీపి.గౌతమ్‌ను మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మయాంక్ సింగ్ యూపీస్పీ లో 380 ర్యాంక్ సాధించారు.

# మేజర్ బాక్స్ డ్రైన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ నూతన మేజర్ బాక్స్ డ్రైన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. రూ.22లక్షల అంచనాలతో చెరువుబజార్ హనుమాన్ టెంపుల్ వద్ద నుండి లకారం స్టలేజ్ డ్రైన్ వరకు 250 మీటర్లు నిర్మాణం కానుంది. 39, 40, 41 డివిజన్ల మెయిన్ బాక్స్ డ్రైన్ వాటర్ ఈ డ్రైన్ నుండి లకారం వాగులోకి కలుస్తుంది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డీఈ స్వరూపరాణి, ఏఈ నవ్యజోతి, వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శిలు చిన్ని, నవీన్, నాయకులు సాయికృష్ణ, కొండల్, అప్పారావు, శంకర్, కోటేశ్వర్‌రావు, నాగమణి, రెహానా, సుల్తానా, పద్మ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈఎండీ, ఎస్‌డీలకు సంబంధిత లావాదేవీలను ఇప్పించాలి

## -మేయర్‌కు విజ్ఞప్తి చేసిన కార్పొరేషన్ గుత్తేదారులు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు మంగళవారం కార్పొరేషన్ గుత్తేదారులు సమావేశమై వారి సమస్యలను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజకి తెలిపారు. గత రెండు, మూడు సంవత్సరాల నుండి పూర్తి చేసుకున్న పనులకు సంబంధించిన ఈఎండీ, ఎస్‌డీ లకు సంబంధిత లావాదేవీలను ఇప్పించాలని మేయర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేశ్వరావు, ప్రెసిడెంట్ తమ్మిశెట్టి వెంకటనారాయణ, జూగల్ కుషోర్, బత్తుల తిరుమలరావు, ఎండీ బషీర్, శ్రీహరీరాజు, దండగల రాంబాబు, రాధకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, పాలకుర్తి కృష్ణ, జోగిందర్, సంక్రాంతి ప్రసాద్, బుచ్చయ్య చౌదరి, జెవికె రామారావు, బాలకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-మణుగూరు ఏరియా జీఎం**

**దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏరియా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే నెల 2 నుంచి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెల 2న పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహానికి



పూలమాల వేసి అనంతరం తెలంగాణ రన్ హనుమాన్ టెంపుల్ అమరవీరుల స్థూపం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం జీఎం కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు సాయంత్రం 6 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ నెల 29 నుండి 30 తేదీ వరకు మహిళలు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఏరియా అధికారులు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్ కుమార్, జి.నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, లక్ష్మీపతిగౌడ్, వెంకట్రావ్, సలగల రమేష్, అనురాధ, మేరీ కుమారి, రాజేంద్రప్రసాద్, ప్రవీన్, షబ్బీరుద్దీన్, సింగు శ్రీనివాస్, మదార్ సాహెబ్, రామేశ్వర్ రావు, బాబుల్ రాజు, నబీ పాల్గొన్నారు.

## రైతులకు భరోసా కల్పించిన సర్పంచ్

*అశ్వాపురం,మే23,ప్రభాతవార్త.*



సోమవారం రాత్రి మండలంలో కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాలలోవున్న ధాన్యం తడిసిపోవడంతో మంగళవారం మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి కేంద్రాలను సందర్శించి పరిస్థితిని ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుకు వివరించగా ఆయన అడిషనల్ కలెక్టర్ పాటి కర్నాటి వెంకటేశ్వర్లుకు చరవాణిలో తెలియజేయగా స్పందించిన ఆయన వెంటనే లారీలను పంపిస్తామని, అవసరమైతే దగ్గరలోవున్న రైస్‌మిల్లులకు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం చేరవేసేందుకు అనుమతులిస్తామని చెప్పినట్లు సర్పంచ్ చెప్పారు. రైతులు అధైర్యపడొద్దని కేంద్రంలోని ధాన్యం మొత్తం సేకరిస్తామని అడిషనల్ కలెక్టర్ భరోసా ఇచ్చినట్లు మర్రి తెలిపారు. ఈ కార ్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,పాటి మన్మధరెడ్డి,జెట్టి సాంబశివరావు, పాటి వెంకటరెడ్డి, పసునూరి రాములు,శ్యామల యాదగిరిరెడ్డి,సంగు శంకరయ్య, నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాపులను తనిఖీచేసిన అధికారులు

*అశ్వాపురం,మే23,ప్రభాతవార్త.*



నకిలీ విత్తనాలను అరికట్టేందుకు మంగళవారం పోలీస్,మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో మండలంలోని ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీలు చేపట్టారు.షాపులోవున్న స్టాకును రిజిష్టర్‌తో పోల్చిచూశారు. గతవారం అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు నేతృత్వంలో ఫెర్టిలైజర్ షాపు యజమానులకు అవగాహన కల్పించారు.అందులోభాగంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎవరికి ఇంకా స్టాకు రాలేదని మండల వ్యవసాయాధికారి సాయి శంతన్ కుమార్ తెలిపారు.తనిఖీల్లో సీఐ చెన్నూరి శ్రీనివాస్,ఎస్సై సురేష్, గిర్దావర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు డయాలసిస్ కేంద్రం ప్రారంభం

**-అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*



నేడు మణుగూరు మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నందు నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ప్రారంభించ నున్నారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలు నూతన డయాలసిసన సెంటర్‌ను ఉదయం 10 గంటలకు ప్రారంభిచనున్నట్లు మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు మంగళవారం తెలిపారు. సుమారు రూ.50లక్షల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఫిట్టర్స్ ట్రాన్స్‌ఫర్లు ఆపాలి

**-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుండి ఫిటర్స్ ట్రాన్స్‌ఫర్లు ఆపాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన మంగళవారం పీకేఓసీ-2 వద్ద జరిగిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 19, 20 తేదీల్లో కలకత్తల్లో జరిగిన 11 వేతన ఒప్పందంలో కార్మికులకు న్యాయం జరిగిందన్నారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే సింగరేణి ప్రైవేట్ పరం కాపాడుకుంటామని అన్నారు. మణుగూరు ఏరియాలో కార్మికులు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఎన్ని సార్లు చెప్పిన ఏరియా అధికారులు పరిష్కారం చూపడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రసిడెంట్ అల్బర్ట్, రాలింగం, పెద్దనాగయ్య, శ్రీను, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న ఆదివాసీ సంఘాల జేఏసీ ర్యాలీ

**-ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*



ఈ నెల 25న ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేయ నున్నట్లు మణుగూరు మండల ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. బీసీ కులాలైన 12 జాతుల వారిని ఎస్టీ జాబితాలో కలుపుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపడాన్ని నిరసిస్తూ ఆదివాసీ సంఘాల జేఏసీ జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ నెల 25న మణుగూరులో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు వర్స శ్రీనివాస్, వజ్జా నర్సింహారావు, ఆర్‌కె దొర, కొమురం రాంమూర్తి, పడిగే నారాయణ, కొమురం సైదులు, పర్శిక నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గనిలో ఛండీహోమం పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని ఆవరణలో వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ మంగళవారం ఛండీహోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఛండీహోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు నాగేశ్వరరావు, బీరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, నర్సిరెడ్డి, వెంకటరమణ, నరేష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్టర్స్ ట్రాన్స్‌ఫర్ నిలుపుదల చేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గని నందు విధులు నిర్వహిస్తున్న ఫిట్టర్ల ట్రాన్స్‌ఫర్‌లను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావును కలిసి మంగళవారం ఫిట్టర్‌లు వినతి పత్రం అందజేశారు. అబ్దుల్ రావూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణ, అశోక్, నాగెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 11వ వేజ్‌బోర్డు కార్మికుల ఘన విజయం

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 23:*

11వ వేజ్‌బోర్డు కార్మికుల ఘన విజయమని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం కేసీహెచ్‌పీలో జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. 11వ వేతన ఒప్పందంలో 19 శాతం ఫిట్ మీటింగ్, 25 శాతం అలవెన్స్‌లో పెంపు, 5 శాతం కోల్ పీల్డ్ అలవెన్స్‌ల పెంపు ఈ నెల 19, 20న కలకత్తలో జరిగిన వేతన ఒప్పదంలో అగ్రిమెంటు జరిగినట్లు ఆయన తెలిపారు. మొదటి వేజ్ బోర్డు నుండి 11వ వేజ్ బోర్డు వరకు వేతన ఒప్పందంలో ఏఐటీయూసీ పెద్దన్న ప్రాత పోషిస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తోందన్నారు. పెరిగిన వేతనాలు కేంద్ర ప్రభుత్వ అనుమతితో జూన్ 1 నుండి చెల్లించబడతాయని ఆయన తెలిపారు. ఎంవీ రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, సుభానీ, శ్రీనివాస్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, హనుమంతు, సత్యనారాయణ, షకీల్ అహ్మద్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మే23, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ వేగవంతంగా చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టిపరిస్థితుల్లో కేంద్రాలల్లో ఉండనీయరాదని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ధాన్యం తరలింపుకు లారీల లభ్యత కష్టతరంగా ఉన్నందున ఖమ్మం, వరంగల్ నుండి తెప్పించాల్సి వస్తుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేపట్టేందుకు అందుబాటులో ఉన్న వాహనాలను వినియోగించాలన్నారు. ఎమైనా సమస్యలుంటే కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్‌నెంబర్ 7995074803కు కాల్‌చేసి తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఆరుగాలం రైతన్నలు కష్టించి పండించిన ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించామన్నారు. ధాన్యం కొనుగోళ్లను ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతుధర ఇస్తూ ఆన్‌లైన్ ఎంట్రీని వేగవంతంగా చేపట్టాలని ఆదేశించామన్నారు.

## రిజిస్ట్రేషన్ పత్రాలు లేనివారికి ఇంటి నెంబర్లు ఇస్తాం

మహబూబాబాద్, మే23, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని 2020కంటే ముందుగా నిర్మాణాలు చేపట్టి ఉంటున్న వారికి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకున్నా ఆస్థిపన్ను వసూలు చేయు నిమిత్తం హోల్డర్‌నెమ్ కేటాయించుటకు నిర్ణయించనైనదని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా నిర్మాణాలు చేపట్టి రిజిస్ట్రేషన్ పత్రాలు లేనివారికి హోల్డర్ ఇంటినెంబర్ ఇప్పిస్తామని ప్రచారం చేస్తూ కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తున్నారని ఇది తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజలు మధ్యదళారుల చేతిలో మోసపోవద్దని, ఎవరికి కూడా డబ్బులు ఇవ్వకూడదని, ప్రజలు స్వయంగా సెల్ఫ్ అసిస్‌మెంట్ పద్ధతిలో ఇంటి నెంబర్ పొందాలని కమీషనర్ తెలిపారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే23, ప్రభాతవార్త

జూన్ 5,6తేదీలలో ఖమ్మంలో జరిగే పివైఎల్ 2వ మహాసభలను జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా నాయకులు బట్టు చైతన్య కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా నీళ్ళు,



నియామకాలు, నిధులు అనే నినాదంతో గాలిలో మేడలు కడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కట్ల నాగరాజు, మాలోతు శ్రీను, సోమయ్య, వెంకన్న, ఉపేందర్, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

మరిపెడ, మే23, ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటీకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ, బికాం(సిఏ) ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్‌లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.ప్రేమలత మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఇంటర్ పాసైన విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్ దోస్త్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడను ఎంపిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం, కెరియర్ గైడెన్స్, ఈడిసి ద్వారా విద్యార్థి విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అదునాతనమైన కంప్యూటర్‌లాబ్, డిజిటల్ బోధన, అనుభవజ్ఞులు, నిపుణులైన అద్యాపకులచే విద్యాబోధన ఉంటుందన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

మరిపెడ, మే23, ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామపంచాయతీల అభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్నారని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో సిఎం కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ ఆమోదం తెలుపడంతో జిల్లా బాధ్యులు నరేష్, మండల అధ్యక్షుడు దొంతు లెనిన్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి అరుణ మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ జెపిఎస్‌ల కష్టాలను తెలుసుకొని పర్మినెంట్ చేస్తున్నందున వారి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ అభివృద్ధికి జెపిఎస్‌లు మరింత కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామోజి, సోమేశ్వరి, లావణ్య, ప్రణయ్, రవి, అశోక్ పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



టేకులపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి జెపీఎస్,ఓపిఎస్‌లు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు. జెపీఎస్‌ల రెగ్యులరైజేషన్ కార్యక్రమం ముఖ్యమంత్రి ప్రారంభించడంతో మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను, ప్రభుత్వం తలపెట్టబోయే ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అన్నింటింని రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరును తీసుకోస్తామన్నారు. కార్యక్రమంలో మండల జెపీఎస్ అద్యక్షుడు బంగారు సందీస్‌కుమార్,ఉపాధ్యాక్షుడు లక్ష్మీనారాయణ,ట్రైజర్ శ్రీహరితో పాటు 27మంది జేపీఎస్,ఓపీపీఎస్‌లు పాల్గొన్నారు.

## విత్తనాల షాపు తనిఖీ



టేకులపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పలు విత్తన డీలర్స్,విత్తన షాపులను జిల్లా టాస్క్‌ఫోర్స్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ మంగళవారం చేపట్టారు.విత్తన డీలర్స్, స్టాక్ రిజిష్టర్, స్టాక్‌బోర్డులను పరిశీలించి విత్తన పర్మిషన్ సంబంధించిన ఫార్మ్ సీ,జీవోటి టెస్ట్ సోర్స్ సర్టిఫికెట్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.ఎవరైనా విత్తన విక్రమదారులు, రాత్రివేళలో గ్రామాల్లో తీరుగుతూ అమ్మినట్లయితే వెంటనే పోలీస్,వ్యవసాయ శాఖ అధికారులకు పిర్యాదు చేయాలని, గ్లైఫోసెట్ కలిపిన హెచ్‌టి పత్తి విత్తనాలు కొనరాదని, విత్తన కొనుగోళ్లలో రైతులు తగు జాగ్రతలు తీసుకోవాలని, రైతులు విధజగా డీలర్ వద్ద బిల్లులు తీసుకోవాలని, విత్తన రకం లాట్ నెంటర్,జీవోటి టెస్ట్ లో పొందుపరిచి ఇచ్చారో లేదో తెలుసుకోవాలని రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు.బోడ్ ఎక్స్‌రోడ్ సెంటర్‌లో విత్తన చెక్‌పోస్టు కూడా నిర్వహిండం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏడీఎలు జి. లాల్‌చంద్, ఆఫ్జల్ బేగం, టాస్క్‌పోర్స్ సీఐ బెల్లం సత్యనారాయణ, టేకులపల్లి సీఐ ఇంద్రాసేనరెడ్డి, టాస్క్ ఫోర్స్ ఎస్సై టి. రాజేందర్, మండల వ్యవసాయశాఖ అధికారి అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయిదాతకు కాంగ్రెస్ సన్మానం



కురవి, మే23, ప్రభాతవార్త

జూన్ నెలలో జరిగే బొడ్రాయి ప్రతిష్టకు తన సొంత ఖర్చులతో ఏర్పాట్లు చేస్తానని ప్రకటించిన బుక్క స్వాతివీరన్నలను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు చిన్నం గణేష్, బెడద విశ్వనాథం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగడి నర్సయ్య, విద్యాకమిటీ చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య, తరాల వీరభద్రం, వీరన్న, కత్తి వెంకన్న, ఆనందం, శ్రీనివాస్ త పాల్గొన్నారు.

-సిపిఐ సన్మానం:కురవి గ్రామ బొడ్రాయి పునప్రతిష్టాపన నిర్మాణ కార్యక్రమాన్ని బుక్కవీరన్న దంపతులు సొంత ఖర్చులతో చేపట్టగా మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. సన్మానించిన వారిలో నల్లు సుధాకర్‌రెడ్డి, కరణం రాజన్న, బుడమ వెంకన్న, సారయ్య, వెంకన్నలు ఉన్నారు.




## జేకే-5 ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వరరెడ్డి మంగళవారం ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఓసీ పని స్థలాలలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజువారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జీఎం ఎం.షాలేమురాజును అడిగి తెలుసుకున్నారు. డైరెక్టర్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలని, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉపరితల గనుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉధ్యగులకు రక్షణ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి చేస్తూ నిర్ధేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని తెలిపారు. కార్యక్రమంలో జీఎం ఎం.షాలేమురాజు, రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ప్రాఝెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సర్వే అధికారి నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఆటల పోటీలు

ఇల్లెందు, ప్రభాతవార్త :

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లెందు ఏరియాలో పనిచేసే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. ఈనెల 24న వివిధ విభాగాల మహిళా ఉద్యోగులకు జీఎం కార్యాయలంలో, 25న టేకులపల్లి సింగరేణి కాలనీలో మహిళలకు, పిల్లలకు, 28న ఇల్లెందు సింగరేణి ఉన్నత పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు, 29న సింగరేణి పాఠశాలలో మహిళలకు బతుకమ్మ పోటీలు, 30న సింగరేణి హైస్కూల్‌లో మహిళలు, పిల్లలకు క్విజ్, దేశభక్తి గేయాలు, క్రీడా పోటీలు, వైసీవోఏ క్లబ్లో మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు, ఉత్తమ గృహాలంకరణ పోటీలు టేకులపల్లి కాలనీ, ఓల్డ్ కాలనీ, జేకే కాలనీలో నివాసముండే ఉద్యోగులు తమ క్వార్టర్ నెంబర్లను 28 లోగా సింగరేణి సేవా సమితి కార్యాలయంలో తెలపాలని జీఎం కోరారు.

## పీవైఎల్ ర్రాష సభల గోడ పత్రికల ఆవిష్కరణ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర రెండో మహాసభలు జూన్ 5,6 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నట్లు పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకాళ్ల రమేష్ తెలిపారు. ఇల్లెందు మండల కమిటీ సమావేశం రావూరి ఉపేందర్‌రావు అధ్యక్షతన బొజ్జాయిగూడెంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల గోడపత్రికల్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పాతయాత్ర చేస్తున్న ఉద్యమ కారులు అరెస్టు

టేకులపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ కోసం పాటు పడిన ఉద్యమకారులను గుర్తించలేదని నిరసిస్తూ పాల్వంచ నుండి 11మంది ఉద్యమకారులు ప్రగతి భవనంకు పాదయత్ర మంగళవారం చేపట్టారు. పాదయాత్రను టేకులపల్లి ఆరోమైలు వద్ద సీఐ ఇంద్రసేనరెడ్డి అధ్వర్యంలో టేకులపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని గుండాల తరలించారు.




# వర్షాకాలంలో ముంపునకు గురవుతున్న గాయత్రి నగర్

దమ్మపేట ఏజెన్సీ, మే 23, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దమ్మపేట మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న గాయత్రినగర్, షాదీఖానా, పశువైద్యశాల వరద ముంపుకు గురవుతున్నాయి. ఈ విషయమై పలు మార్లు గ్రామ సభలలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఫిర్యాదు చేశామని, కాలనీలో నివాసమున్న ప్రజలు తెలిపారు. కానీ సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు పర్యవేక్షణ చేసి పరిష్కారం చేయలేదన్నారు. గతంలో ఇక్కడ ఖాళీ స్థలాలు ఉండటంతో వరద నీరు వెళ్లి పోయేది. కానీ ఇప్పుడు స్థిర నివాసాలు ఏర్పడుకోవడంతో పై నుంచి వచ్చే వరద వెళ్లే మార్గం లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికి కారణం రోడ్డు వెడల్పులో భాగంగా అప్పటిలో దమ్మపేట బాలాజీ థియేటర్ వద్ద ఉన్నటువంటి వంతెనను తొలగించడంతో అటువైపుగా వెళ్లే వర్షపు నీరు మొత్తం గాయత్రినగర్ వైపు రావడంతో గతంలో హీరో హోండా షోరూం వద్ద



రెండు వైపుల నుండి వచ్చే వరద నీరు వెళ్లడానికి మార్గం లేక ముంపుకు గురవుతుంది. హీరోహోండా షోరూం వద్ద సిమెంటు తూరలు తీసివేసి చిన్న వంతెన నిర్మించాలన్నారు. ఈ వర్షపు నీరు వెళ్లే మార్గం లేక బస్టాండ్ వద్ద నుంచి గాయత్రినగర్ వరకు పూర్తిగా నీటమునుగుతుంది. దీంతో ప్రజలు బయట తిరగడానికి ఇబ్బందులు పడుతున్నారు.



వర్షాకాలం రాకముందే అధికారులు చర్యలు చేపట్టి సమస్య పరిష్కారం చేయాలని ప్రజలు కోరారు. అలాగే దీంతో పాటు డ్రైనేజీలో నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతూ దోమలు తయారై వాటి వల్ల డెంగ్యూ, విష జ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని, డ్రైనేజీలో నీరు నిల్వ లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కొనసాగుతున్న విఓఎల సమ్మె
### కాంగ్రెస్ నాయకుల మద్దతు



అశ్వారావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త: పలు డిమాండ్ల సాధనకై గత నెలరోజులకు పైగా గ్రామ దీపికలు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతుంది. స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద విఓఎలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు పరామర్శించి మద్దతు తెలిపారు. విఓఎల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఇదిలా ఉండగా గత నెలరోజులకు పైగా సమ్మె చేస్తూ ఇబ్బందులు పడుతున్న విఓఎలకు ఖర్చుల నిమిత్తం స్థానిక నాయకులు ఆలపాటి రామ్మోహన్‌రావు రూ.5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మిండా హరిబాబు, కోఆప్షన్ సభ్యులు పాషా, నార్లపాటి కాంతారావు, మేకరాజు, దివాకర్, దుక్కిపాటి రాంబాబు, సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

అన్నపురెడ్డిపల్లి, మే 23, ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా తమ సమస్యలు నెరవేర్చాలంటూ సమ్మె చేపట్టి ప్రభుత్వ హెచ్చరికలతో విధులలో కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం శాశ్వత ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులర్ చేయటంతో మంగళవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగ భద్రత లేని విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ చేయటం సంతోషంగాఉందని, తెలంగాణా ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఋణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులువిజయలక్ష్మి, ప్రశాంత్, బాలాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ నూతన భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, మే 23, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నర్సంపేట నియోజకవర్గంలోని సీనియర్ సిటిజన్స్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన భవనానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల లబ్ధిదారులు ఆన్‌లైన్ చేసుకోండి



అన్నపురెడ్డిపల్లి, మే 23, ప్రభాతవార్త

మండలంలోని అర్హులైన కురుమ, యాదవులకు సబ్సిడీలో ప్రభుత్వం అందించే గొర్రెల పంపిణీ కొరకుడిడిలు తీసిన వారు ఆన్‌లైన్ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ సబిత కోరారు. మంగళవారం మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీలో రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ఆమె గొర్రెల కొరకు చాలా మంది డిడిలు తీసి ఆన్‌లైన్ చేయించుకోకుండా ఉన్నారని, వారందరూ ఈ నెల చివరిలోగా పశువైద్యాధికారిని సంప్రదించి అవసరమైన ధృవీకరణ పత్రాలు ఇచ్చి ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. అనంతరంస్థానిక అంగన్‌వాడీ సెంటర్ సందర్శించి రికార్డులను, పరిసరాలను, న్యూట్రిగార్డెన్‌ను పరిశీలించారు. ఈమె వెంట ఈసి హసీనా, ఐసిడియస్ సూపర్వైజర్ గంగాజలం, రైతులు ఉన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రెండు లక్షల ఇన్సురెన్స్ చెక్కు అందజేత

నర్సంపేట, మే 23, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న మోతె శ్రీలత అనే కార్యకర్త ప్రమాదవశాత్తు మరణించగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసిఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమంపై ప్రభావం పడొద్దని, పార్టీలో సాధారణ సభ్యత్వం అయినా క్రియాశీల సభ్యత్వమైనా సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగింది. పార్టీ పరంగా కార్యకర్తల సంక్షేమం విషయంలో సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల ఇన్సురెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉంటుందన్నారు. ఎలాంటి పరైవి లేకుండా సభ్యత్వం తీసుకున్నటువంటి అన్ని కులాలకు చెందిన కార్యకర్తలకు లాభ పొందే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

దుగ్గొండి, మే 23, ప్రభాతవార్త

పివైఎల్ జూన్ 5, 6 ఖమ్మంలో జరిగే తెలంగాణ రెండో రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పివైఎల్ ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండలంలోని స్వామిరావుపల్లి గ్రామంలో పాల్గొని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సుమన్ మాట్లాడుతూ దేశాభివృద్ధి పురోగమనంలో యువ శక్తి కీలకమైందన్నారు. మూఢ విశ్వాసాలతో సనాతన సంప్రదాయాలతో యువను కట్టుబడి వేయాలని కేంద్ర పాలకులు వ్యూహం పన్నుతున్నారన్నారు.

## ఆదాయం కలిగిస్తున్న 2వేల నోట్లరద్దు జీవో

దమ్మపేటరూరల్,మే 23 ప్రభాతవార్త :

తనదగ్గర ఉన్న 2వేలనోటును ఎక్కడ మార్చుకోవాలో తెలియని కొందరి అమాయక ప్రజల అమాయకత్వాన్ని పట్టణంలో మరికొందరు క్యాష్ చేసుకుంటున్నారు. 2వేల నోట్లరద్దు జీవో కొంతమందికి ఆదాయ వనరులుగా మారింది. ఇప్పటికే ఈ పట్టణంలో కొందరు వృద్ధాప్య పెన్షన్‌లను, వితంతువు పెన్షన్‌లను, వివిధ రకాల పెన్షన్‌లను లబ్దిదారులు అవసరాల మేరకు డ్రాచేసి వారి నుండి ప్రతి వెయ్యికి 10రూపాయల చొప్పున కమీషన్ నొక్కేస్తున్నారు. అదీ కూడా వినియోగదారుడు అడిగినప్పుడు కాదుమరి, దళారులకు కాళీ ఉన్నప్పుడే. అప్పటి వరకు వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ డబ్బులు అవసరం ఉంటే బ్యాంకులను ఆశ్రయించాల్సిందే. ఇదే క్రమంలో సంపాదనకు కాదేదీ ఆటంకం అన్నట్లుగా 2వేల రూపాయలను బ్యాంకుల ద్వారా మార్చుకోవాలని గడువుతుదీ ప్రకటించడంతో అరకొర దాచుకున్న డబ్బులను మార్చుకోవాలంటే ప్రతి 2వేలకు 100 రూపాయలనుండి, 500వరకు కమీషన్ వసూలు చేస్తున్నట్లు కొందరు వినియోగదారులు బోరున విలపిస్తున్నారు. ఎందుకంటే బ్యాంక్ సమయంలో ఐతే బ్యాంకుల ద్వారా చేసుకోవచ్చు, గానీ అత్యవసర సమయంలో కావాల్సిన వారికే ఇట్టి ఇబ్బందులు తప్పవు. ఏదీ ఏమైనా ప్రైవేట్ మనీ ట్రాన్స్‌ఫర్స్ వల్ల ఎప్పటికైనా ఆర్థిక ఇబ్బందులు తప్పవని వినియోగదారులు వాపోతున్నారు. బ్యాంకులలోనే వృద్ధాప్య, వికలాంగులకు, పెన్షన్లు తీసుకునే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని వృద్ధులు కోరుతున్నారు.

## మిషన్ భగీరధ నీళ్ళు మాకొద్దంటూ నిరసన



దమ్మపేట, మే 23 ప్రభాతవార్త: మిషన్ భగీరథ నీళ్ళు మాకొద్దంటూ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలు నిరసన చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. దమ్మపేట పంచాయతీ పరిధిలోని మల్లారం కాలనికి చెందిన మహిళలు మిషన్ భగీరథ నీళ్ళు మా కొద్దని మాకు పంచాయతీ మోటర్ నీళ్ళే కావాలని నిరసన తెలుపుతూ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మహిళ సమాఖ్య కార్యదర్శి జాన్‌బీ, నక్కా నాగమణి, రాధికలు మాట్లాడుతూ మాకు గత రెండు నెలలుగా మంచినీరు దుర్వాసనతో వస్తున్నాయని మాకు మిషన్ భగీరథ నీటి వలన కలరా వ్యాధి, అంటు వ్యాధులు వ్యాపిస్తున్నాయని మాకు ఆ నీరు వద్దని అన్నారు. మాకు పంచాయతీ నీరు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లా లక్ష్మి, మాణిక్యమ్మ, ఎంకమ్మ, రమణ, నాగమణి, హేమ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రానికి కార్యదర్శుల పాలాభిషేకం



అశ్వారావుపేట రూరల్, మే 23 ప్రభాతవార్త: పంచాయతీ కార్యదర్శులను త్వరలోనే రెగ్యులైజేషన్ చేస్తానని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులను సిఎం చిత్రానికి పాలాభిషేకం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. కాగా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేస్తామని ప్రకటించిన నేపధ్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, కుమారి సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగిస్తే రూ. 10 వేలు జరిమానా : ఎంపిడివో

కారేపల్లి, ప్రభాతవార్త, మే 23

ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ప్రజలు, జంతువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న క్రమంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినా కొందరు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించినా రూ. 10వేలు జరిమానా విధించటం జరుగుతుందని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. కారేపల్లితో పాటు మండలంలోని అన్ని పంచాయతీలలో సోమవారం ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అనే అ ంశంపై భారీగా ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కారేపల్లిలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అధికారులు ఎంపిడివో



కార్యాలయం నుండి స్థానిక బస్టాండ్ వరకు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ పర్యావరణాన్ని తీవ్ర కలుషితం చేస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలను కాలబెట్టడం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధి రావటానికి కారణమౌతుందన్నారు ప్రభుత్వం ప్లాస్టిక్‌ను నిషేధించిన క్రమంలో ప్రజలు కూడా వాటిని వినియోగించకుండా ఇతర మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. మండలంలో పంచాయతీలలో ప్లాస్టిక్ అమ్మకాలు జరిగినా సంబంధిత వారిపై భారీగా జరిమానా విధించటం జరుగుతుందన్నారు. పొల్యూషన్ లేని పరిశ్రమలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు భూక్యా తిలక్‌కిషోర్, నిరంజన్, సంతోష్, ప్రవీణ్, సీమ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కారేపల్లి, ప్రభాతవార్త, మే 23

ముఖ్యమంత్రి కెసిఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ కోసం విది విధానాలు ఖరారు చేయాలని అధికారులను ఆదేశించటం పట్ల సింగరేణి మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపిడివో కార్యాలయం ముందు మంగళవారం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. మండల బిఆర్ఎస్ నేతలు, పంచాయతీ కార్యదర్శులు ముఖ్యమంత్రి నిర్ణయం ఎన్నో కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని మండల పంచాయతీల సంఘం నాయకులు భూక్యా తిలక్‌కిషోర్ అన్నారు. ప్రభుత్వం కార్యదర్శుల పట్ల సానుకూలంగా స్పందించటం ఎంతో హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్ నాయక్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, ఉన్నం వీరేందర్, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్ బానోతు కుమార్, సొసైటీ డైరక్టర్లు మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, బూక్యా రాంకిషోర్ నాయక్, కార్యదర్శులు సురేష్, సంతోష్, నిరంజన్, ప్రవీణ్, సీమ, అనురాధ, రాకేష్, ప్రేమ్, లోకేశ్వరీ, కిష్టవేణి తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలను ఆదుకుంటాం



వైరా, మే23,ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి మనిషి నిరుపేదలను ఆదుకోవాలని, మానవత్వం చాటాలని, తద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 ఎలక్ట్ నంబూరి మధుసూదనరావు పేర్కొన్నారు. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వరనయంలో 75వ రోజు ఉచిత అల్పాహారంను వజినేపల్లి చక్రవర్తి, శశికళ పెళ్లిరోజు పురస్కరించుకొని వైరా బస్టాండ్‌లో అందించారు. అనంతరం మధుసూదనరావు మాట్లాడుతూ ప్రతి మనిషి సంపాదనలో కొంత సమాజ సేవకు ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఉచిత అల్పాహార కార్యక్రమానికి 75రోజులుగా చేయూతనందించడం పట్ల ధాతలను అభినందించారు. రెండు నెలలకు పైగా 13వేల మందికి పైగా రూ.2.25లక్షలతో వైరా మున్సిపాలిటీ వార్డుల నందు మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో అల్పాహారం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. దీంతో పాటుగా పది రోజులపాటు వైష్ణవి పాల ఫ్యాక్టరీ వారి సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు కూడా అందిస్తామని తెలిపారు. ఎప్పుడైనా పెళ్లి శుభకార్యాలు ఇతర కార్యక్రమాల్లో మిగిలిపోయిన పదార్థాలను తెలియజేస్తే క్లబ్ వ్యాన్ ద్వారా పేదలకు అందిస్తామని తెలిపారు. చరవాణికి సమాచారం అందించాలని అన్నారు. వివరాలకు 8074139242, 9866474604 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేస్, రాయల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మే డీలర్లపై పిడియాక్ట్ కేసులు నమోదు చేస్తాం: ఏడి

వైరా, మే23,ప్రభాతవార్త:

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మే డీలర్లపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని వైరా వ్యవసాయశాఖ ఏడి బాబురావు అన్నారు. వైరా కెవికె రైతువేదికలో నకిలీ విత్తనాలు సరఫరాపై పోలీస్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో వ్యవసాయశాఖ ఏడి బాబురావు, కెవికె కోఆర్డినేటర్ హేమంతరావు, సిఐ సురేష్ మాట్లాడుతూ రాబోయే వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపునిచ్చిన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని కోరారు. విత్తన డీలర్లు అధిక లాభాలు పొందేందుకు నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్నారని, అలాంటి డీలర్లపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమాయక సామాన్య రైతులను విత్తనాల విషయంలో




మోసగించవద్దని, మేలురకమైన విత్తనాలను సరఫరా చేసి రైతుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. రైతులకు అమ్మే ప్రతి విత్తనాల ప్యాకెట్లకు బిల్లులు రసీదు ఇవ్వాలని కోరారు. నిరంతరం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, విత్తన దుకాణాలను పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వరనయంలో నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని వ్యవసాయశాఖ అధికారులు, సర్కిల్ సిఐ సురేష్, పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్లు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## బిటి రహదారికి మరమ్మత్తులు చేయండి సారూ..



కారేపల్లి, ప్రభాతవార్త, మే 23

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి నుండి సీతారాంపురం గ్రామాల మధ్యగల బిటి రహదారి కంకరలేచి గుంతల మయమై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఉసిరికాయలపల్లి , నడిమూరు ద్వారా ఈ మార్గంలో కొన్ని సంవత్సరాల క్రితం బిటి నిర్మాణం చేపట్టారు. నేడు రహదారి మార్గం కొన్ని పర్లాంగుల మేర బిటి లేచి కంకర తేలి లోతైన గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో ఇటీవల కాలంలో తరచుగా రోడ్డుప్రమాదాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరం , ఈ మార్గానికి మరమ్మత్తుల కోసం ఇటీవల టెండర్లు పిలిచారని ప్రచారం జరుగుతున్నా ఎలాంటి పనులు ప్రారంభించలేదు. ప్రతి నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంద్వారా ప్రయాణీస్తూ ఇల్లందు, మహబూబాబాద్ వెళ్తుంటారు. ఇప్పటికైనా అధికారులు రహదారి మార్గానికి మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## 5వ రోజు కొనసాగుతున్న దీక్షా శిబిరం
## బల్వతి ఇనాం భూముల పోరాటం

వైరా, మే23,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు ఎస్సీ కాలనీ సోమవరం రెవిన్యూలో సర్వే నెంబర్ 83, 91లకు సంబంధించిన బల్వతి ఇనాం పట్టాదారుల భూముల్లో 7 ఎకరాల 16 కుంటలు సమగ్ర విచారణ జరిపి అక్రమ కట్టడాలను తొలగించి ఇనాం పట్టాదారుల వారసులకు ఇవ్వాలని రిలే నిరహార దీక్ష చేపట్టిన 9మంది మాదిగ ఇనాం పట్టాదారు వారసలు దీక్షలో కూర్చొన్నారు. అధికారులు స్పందించి సమగ్ర దర్యాప్తు చేసి వారి భూములను తిరిగి స్వాధీనపర్చాలని లేనియెడల ఈ దీక్షను మరింత ఉధృతం చేస్తామని 9మంది ఇనాం పట్టాదారు వారసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పమ్మి తిరుమలరావు, కొమ్ము నాగేశ్వరరావు, కొమ్ము విజయ్, పమ్మి దాసు, మోదుగు విజయ్, మోదుగు నాగబాబు, మోదుగు రమేష్ పాల్గొన్నారు.

## దాసాంజనేయ ఆలయంలో పూజలు

వైరా, మే23,ప్రభాతవార్త:



వైరా రిజర్వాయర్ దగ్గర ఉన్న అలుగుల వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 7గంటల నుండి పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆలయానికి అభివృద్ధి చేయుటకు భక్తులు చెరుకూరి శ్రీనివాసరావు దంపతులు ఆలయ కమిటీకి రూ.5వేలు విరాళంగా కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరావుకు అందించారు. పతి కంఠం అలేఖ్య, కృతి, శరణ్య, భువన, తేజలతో ఆలయ అర్చకులు ఆదిత్యశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చింతనిప్పు వెంకటయ్య, పూరుకొండ శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన చెరుకూరి కిరణ్

వైరా, మే23,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడిని తన నివాసంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి కిరణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ పరిస్థితిని ఆయనకు వివరించారు. అనంతరం రేవంత్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# నియోజకవర్గ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సండ్ర**

సత్తుపల్లి,మే 23,ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గంలో పని చేస్తున్న జర్నలిస్టుందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ ను మంగళవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయాలని, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సీఎం కేసీఆర్ సూచించారు. నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ సందర్భంగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో గత కొంత న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న వీఆర్‌ఏలను రెగ్యులరైజేషన్ చేస్తూ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న జూనియర్ కార్యదర్శులను సర్వీస్ క్రమ బద్ధీకరణ చేస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న




నిర్ణయాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సత్తుపల్లిలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే సండ్ర కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ నూతన భవన నిర్మాణాలు, ప్రాథమిక వైద్యకేంద్రాలలో సదుపాయాలను, అధనపు సబ్ సెంటర్‌ను కేటాయించి నియోజక వర్గ వ్యాప్తంగా మెరుగైన వైద్య సేవలను అందించి తోడ్పడిన వైద్య, ఆరోగ్యశాఖమరియు ఆర్టీసీ శాఖ మంత్రి తన్నీరు. హరీశ్‌రావును హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు అందుతున్నాయని, వైద్య సిబ్బంది పర్యవేక్షణ, ప్రణాళికలతో ప్రభుత్వం వైద్యం ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి అందుతుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు.

**టియుడబ్ల్యూజే (ఐజేయు) కృతజ్ఞతలు :**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య సీఎం దృష్టికి తీసుకెళ్లి సానూకూల పరిస్థితిని తీసుకొచ్చినందుకు టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె. ఖాదర్‌బాబా, జిల్లా కమిటీ సభ్యులు బీవి. రామారావు, తడికమళ్ల దేవా, కెంపు రాజు, గురవయ్య, సత్తుపల్లి డివిజన్ కమిటీ ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా అధ్యక్షులు సతీష్, శ్రీకాంత్‌లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు

మంగళారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల స్థలాల సమస్యపై జూన్ 5 నుండి సంఘం ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసింది. ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు ఈ కార్యక్రమానికి తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు యూనియన్ బాధ్యులు తెలిపారు.

# ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా జరిగే “ప్రజా గర్జన ”ను జయప్రదం చేయండి

*- ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు మోడీని గద్దె దింపాలి -సింగరేణి వర్కర్స్‌యూనియన్ సెక్రటరీ రంగయ్య*

సత్తుపల్లి,మే 23,ప్రభాతవార్త:

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గ రక్షణ కోసం జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించ తలపెట్టిన ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అడిషనల్ సెక్రటరీ మిరియాల రంగయ్య పిలుపునిచ్చారు. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీలో సమంతా క్యాంపులో మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఎస్. సుధాకర్, ఫిట్ సె క్రటరీ ధార భీమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా రంగయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లాభాలలో నడుస్తున్న బంగారు బాతు లాంటి సింగరేణి, ఎల్ఐసి, రైల్వే, విమానయానం, ఓడరేవులు, విశాఖ ఉక్కు లాంటి బంగారు బాతు లాంటి సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ కార్మిక



వర్గంపై కత్తిని పెట్టి 44 కార్మిక చట్టాలను కాలరాస్తున్న పాలన చేస్తున్న మోడిని గద్దె దించాలని సింగరేణి కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి సంరక్షణ కోసం కార్మిక వర్గం ఏఐటియూసి,సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి సింగరేణిని కాపాడటంలో కమ్యునిస్టు పార్టీ ఎర్ర జెండా కీలక పాత్ర పోషించిందని, కార్మిక వర్గం గుర్తెరిగి రానున్న కాలంలో బీజేపీకి వ్యతరేకంగా పోరాటాలకు పెద్ద ఎత్తున సిద్ధం కావాలని రంగయ్య పిలిపునిచ్చారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ దమ్మలపాటి శేషయ్య



మాట్లాడుతూ జూన్ 4. జరిగే బహిరంగ సభకు లక్ష మందితో నిర్వహిస్తున్నామని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి జివిఆర్ స్వామి,జాయింట్ సెక్రటరీ ఎస్.సుధాకర్, ఫిట్ సెక్రటరీ ధార భీమయ్య, జి. నర్సి హారావు, ఫిట్ జాయింట్ సె క్రటరీ కాగితం వెంకటేశ్వర్లు , దమ్మలపాటి సురేష్, వెంకటేశ్వర్లు, రాంబాబు, వెంకట్, గట్టయ్య తదితరుపాలు పాల్గొన్నారు.

## బాల భారతి విద్యార్థికి వెండి పతకం

తల్లాడ, మే 23, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ టేబుల్ టెన్నీస్ పోటీల్లో తల్లాడ బాల భారతి విద్యాలయం విద్యార్థి టి. అజయ్‌కు వెండి పతకం లభించింది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల చైర్మన్ కోటగిరి ప్రవీణ్ అజయ్‌ను అభినందిస్తూ వెండి పతకం రావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లాడలో టేబుల్ టెన్నీస్‌ని అభివృద్ధి చేస్తున్న కోటగిరి ప్రవీణ్‌ను జిల్లా టేబుల్ టెన్నిస్ కార్యదర్శి, జిల్లా కోచ్ ఓలేటి సాంబమూర్తి ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను సద్వినియోగం చేసుకోండి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ శాంతినగర్ కాలనీలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్‌ఆర్‌ఆర్ (రెడ్యూస్ రియస్డ్, రీసైక్లింగ్) సెంటర్‌ను స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, స్థానిక పెద్దలు, డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. ప్రజలు తమకు అవసరం లేని వస్తువులను మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోనిర్వహించే త్రిబుల్ ఆర్‌సెంటర్‌కు అందజేయాలని కోరారు. తద్వారా ఎవరికైతే ఈ వస్తువులు అవసరం ఉంటాయో వారు ఈ సెంటర్ వద్దకు వచ్చి ఉచితంగా తీసుకోవచ్చని తెలిపారు.

## భగవద్గీత 18 అధ్యాయాల్లో గోల్డ్‌మెడల్ సాధించిన జవ్వాజి, గుర్రం

తల్లాడ, మే 23, ప్రభాతవార్త




భగవద్గీతలో 18 అధ్యాయాలు మెమోరైజింగ్ శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న ఇద్దరు గోల్డ్ మెడల్ సాధించారు. తల్లాడకు చెందిన జవ్వాజి నీలిమ, గుర్రం మాలినిలు గత మే నెలలో భగవద్గీతలో 18 అధ్యాయాలు పూర్తి చేయటం కోసం శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. ఒక్కో బ్యాచ్‌కు 15 మంది వరకు పాల్గొంటారు. 18 అధ్యాయాల్లో కూడా శ్లోకాలు ఉంటాయి. 15 రోజులకోసారి అధ్యాయాల్లో నేర్చుకున్న శ్లోకాలపై పరీక్షలు నిర్వహిస్తుండగా వాటిని కర్ణాటకలోని బళ్ళారి, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణలోని హైద్రాబాద్ నుండి గురువులు పర్యవేక్షిస్తుంటారు. దీనికి తోడు నేర్చుకున్న శ్లోకాలను పండితులు పరీక్షలు నిర్వహించడం కోసం ఓరోజు మందు శిక్షకులే స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అందులో 18 అధ్యాయాల్లో ఆన్‌లైన్ శిక్షణా తరగతుల్లో ఏది అడిగినా శిక్షకులు కళ్ళు మూసుకుని సమాధానం చెప్పాల్సి ఉంటుంది. 18 శ్లోకాలు పూర్తయ్యాక అన్నింటిపై ఫ్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ నెల 20న పరీక్షలు నిర్వహించగా ఆ పరీక్షలో తల్లాడకు చెందిన జవ్వాజి నీలిమ, గుర్రం మాలినిలు అత్యంత ప్రతిభ కనబరచటమే గాక, గోల్డ్ మెడల్ సాధించినట్లు మంగళవారం గురువులు ప్రకటించడంలో తల్లాడ ఆర్యవైశ్యులు వారికి అభినందనలు తెలిపారు.




## నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు




కల్లూరు, మే 23, ప్రభాతవార్త

రైతుల నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని కల్లూరు ఎస్సై రఘు రైతులను కోరారు. మంగళవారం కల్లూరు రైతు వేదికలో విత్తన దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ విత్తనాలు అమ్మే దుకాణదారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. కొందరు గ్రామాల్లో కొచ్చి ఆధారం లేని సంచులలో, గన్ని సంచులలో పత్తి విత్తనాలు అమ్ముతూ ఉంటారని, అలాంటి సంచులతో ఉన్న విత్తనాలు కొనవద్దని సూచించారు. దుకాణం నుంచి విత్తనాలు కొన్నట్లైతే రశీదులు పొందాలని, అలాగే నాణ్యమైన విత్తనాలనే అమ్మాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే వ్యవసాయ శాఖకు, పోలీస్ శాఖకు సమాచారాన్ని అందించాలని, అలాంటి వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని సూచించారు. దుకాణదారులు విత్తనాలు రైతులు అమ్మే సమయంలో రశీదులు ఇచ్చి నాణ్యమైన విత్తనాలను అమ్మి రైతుల యొక్క మన్ననలను పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విత్తన దుకాణదారులు పసుమర్తి రాంబాబు, మైలవరపు శ్యాం, చిత్తలూరి నాగేశ్వరరావు, మేదరమెట్ల రాము, మండల పరిధిలోని విత్తన అమ్మకందారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల అమ్మితే చర్యలు తప్పవు

పెనుబల్లి రూరల్, మే 23, ప్రభాతవార్త :



నకిలి విత్తనాలు చర్యలు తప్పవని మంగళవారం అగ్రికల్చర్, పోలీస్‌ల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వంహించిన అవగాహన సదస్సులో విఎం బంజర్‌ఎ ఎస్ఐ సూరజ్ అన్నారు. విత్తన విక్రయదారులందరినీ సమావేశ పరిచి నకలివిత్తనాలు, హెచ్‌టి విత్తనాలు, గుడ్డ సంచులలో విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేస్తామని, నాణ్యతతో కూడిన విత్తనాలను రైతులకు విక్రయించి రైతులను ఆదుకోవాలని ఎవరైనా రాత్రి వేళల్లో ద్విచక్రవాహనంపై విత్తనాలను గుడ్డ సంచులతో కాని, నకిలీ విత్తనాలతో కాని కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సూరజ్, ఏఓ ప్రసాద్‌రాజు, ఏఈఓ దీపక్‌రెడ్డి, ఏఈఓ భవాని మరియు పోలీస్ సిబ్బంది, విత్తన విక్రయ డీలర్లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



తల్లాడ, మే 23, ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం ఆధ్వర్యంలో మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో మంగళవారం ఆర్టిఐపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి వెంకటలక్ష్మి, కొరకొప్పు డేవిడ్ మెరిట్ విద్యార్థులను సన్మానించారు. అనంతరం ఎంపిపిను శాలువాలతో సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తేళ్ళూరి కృష్ణయ్య, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ మువ్వా మురళి, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్, మండల కన్వీనర్ ఏపూరి సాయి, బోనకల్ మండల కన్వీనర్ మోహన్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి

## ఖమ్మం జెడీఏ ఎం విజయనిర్మల

కామేపల్లి, మే 23, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం ముచ్చర్ల రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ ద్వారా వినూత్న పద్ధతిలో నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ మంగళవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎం విజయనిర్మల ప్రచార కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, సహాయ వ్యవసాయ సంచాలకులు బి సరిత, మండల వ్యవసాయ శఖ అధికారి బి తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు జి ఉష, షేక్ మున్ని, పంచాయితీ కార్యదర్శులు జి నెహ్రూ, బి రవికుమార్, రైతులు రెడ్డబోయిన రమేష్, జక్కుల మల్లయ్య, గాదె ముత్తయ్య, మోత్కూరి సీతయ్య, వరికొల్లు రామకృష్ణ, రెడ్డిబోయిన సైదులు, కోలా లక్ష్మణ్‌రావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నకిలీ విత్తనాలను కొని రైతులు మోసపోవద్దని, తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం వారిచే లైసెన్స్ జారీ చేయబడిన



డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసి తగిన రశీదులు తీసుకోవాలని అవగాహన కల్పించి చైతన్యపరిచారు. విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని, విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు, తయారీ తేదీ, ముగింపు తేదీ, లాట్ నెంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాలని, అడ్వాన్స్ బుకింగ్‌ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు. మిరప విత్తనాలలో వైరస్‌ను తట్టుకునే రకాలు 3సంవత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఏలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి



అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని, బిటి-3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోసపొద్దని, అలాంటి సాగు చేయడం నేరమని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ ముచ్చర్ల, పండితాపురం గ్రామాల్లోని నర్సరీలలో టేకు మొక్కలను పరిశీలన చేసి వాటిని వానా కాలంలో హరితహారం పథకం కింద రైతులకు అందుబాటులో ఉంచే విధంగా పలు సూచనలు వారు చేశారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కామేపల్లి, మే 23, ప్రభాతవార్త :

కామేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్, జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల బాధ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



ముదిగొండ, మే 23, ప్రభాతవార్త :

మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులందరూ కలిసి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి జూనియర్ పంచాయితీ కార్యదర్శులందరూ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చి ఫాదర్‌ను సన్మానించిన కౌన్సిలర్

నర్సంపేట, మే 23, ప్రభాతవార్త

బదిలీపై వెళ్తున్న సీఎస్ఐ చర్చి ఫాదర్ ఏ.దయాకర్‌ను శాలువాతో సత్కరించినా అనంతరం సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో బదిలీలు తప్పవని గత రెండు సంవత్సరాలుగా సీఎస్ఐ చర్చికి చైర్మన్‌గా ఫాదర్గా కొనసాగిన దయాకర్ చర్చి అభివృద్ధికి కృషి చేశారని వారు బదిలీపై వెళ్లేచోట కూడా ఇదే విధంగా అభివృద్ధికి పాటుపడుతూ నిండు నూరేళ్లు వారి దంపతులు ఆరోగ్యం ఉండాలని ఆ దేవుని కోరారుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సారంగంగౌడ్, కాంగ్రెస్ నాయకులు, దండెం రతన్‌కుమార్, కటారి ఉత్తంకుమార్, చర్చి అధ్యక్షులు కాంపెల్లి, సురేష్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నర్సంపేట, మే 23, ప్రభాతవార్త

11వ వార్డులో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ వెనుకాల గల స్థలంలో రూ. 30లక్షలతో నిర్మించబోతున్న యనిమల్ కేర్ సెంటర్, ఆరవ వార్డులో మోడల్ వైకుంఠ దామముకు వెళ్లే దారికి రూ. 5లక్షలతో వేయబోతున్న మెడల్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, నాయిని వెంకటస్వామి, శ్రీదేవి సుధాకర్‌రెడ్డి, గడ్డమీది సునిత, మునిగాల వెంకటరెడ్డి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎంపి బ్రీజ్ భూషన్ చరణ్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలి



నర్సంపేట, మే 23, ప్రభాతవార్త

రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేదింపులు చేసిన ఎంపి బ్రిజ్‌భూషన్ చర్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలని ఎన్ఐఎఫ్‌డబ్ల్యూ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత డిమాండ్ చేశారు. మంగళవారం సంతకాల సేకరణ చేపట్టి క్రీడాకారిణికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులపై లైంగిక వేదింపులకు పాల్పడిన అతన్ని కఠినంగా శిక్షించాలని ఎంపి పదవి నుండి తొలగించి బిజెపి పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. బిజెపి పరిపాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని యావత్తు భారతదేశ మొత్తం క్రీడాకారులపై జరిగిన లెంగిక వేదింపులు ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తూ ఉన్న ప్రధానమంత్రి మోడి పట్టించుకోవడం లేదని మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపకుండా మహిళలపై అత్యాచారం చేసే బిజెపి నాయకులను కాపాడుకోవాలని చూస్తున్నారని ఇప్పటికైనా అతనిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైఖ్య యశోద, కమల అరుణ, హంస మంజుల, గడ్డం సంతోష, మాతంగి అనూష, ఎండి. పర్వీన, సోని, సింగారపు ప్రమీల, బక్కి జ్యోతి అయిత రజిత తదితరులు పాల్గొన్నారు.




## సిఎం కేసిఆర్ చిత్రపటంకు పాలాభిషేకం



నేలకొండపల్లి, మే 23 ప్రభాతవార్త:

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటంకు జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, ఎంపివో శివ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహరావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బైరం దినేష్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లి ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

కామేపల్లి, మే 23, ప్రభాతవార్త :



కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను ఎంపీపీ బానోత్ సునీత అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండల స్థాయి అధికారులంతా సమగ్ర సమాచారంతో పాటు ప్రగతి నివేదికలతో విధిగా హాజరు కావాలని కోరారు. హాజరు కాని వారిపై క్రమశిక్షణపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రగతి నివేదికలను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని జడ్పీటీసీ సభ్యులు కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కామేపల్లి పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

కామేపల్లి, మే 23, ప్రభాతవార్త :



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సాధారణ ప్రసవం జరిగిందని డా॥ నెల్లూరి చందన తెలిపారు. గర్భిణీ మహిళలకు పురిటి నొప్పులు రావడంతో కాన్పు నిమిత్తం వైద్యశాలకు రావడంతో ఆమెకు సాధారణ ప్రసవం చేయడం జరిగిందన్నారు. వారికి అవసరమైన వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. తల్లికి కేసీఆర్ కిట్టును అందించి పుట్టిన బిడ్డకు టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ జి శిరీష, స్టాఫ్‌నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాయదారి రహదారులు

**దమ్మపేట సిసి రోడ్ల నిర్మాణంలో అవకతవకలు**

**ఎంఎల్ఏ వద్దన్న కాంట్రాక్టర్‌కే పనులా**

**అవి గాలిపగుళ్ళంటున్న పిఆర్ అధికారులు**



దమ్మపేట ఏజన్సీ /ప్రభాతవార్త

దమ్మపేట పట్టణంలో ఈమధ్యన వేసిన కొన్ని సిమెంట్ రోడ్ల నాణ్యతా ప్రమాణాలపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. మార్చి నెల్లో నిర్మించిన ఈ రహదారుల్లో అనేక ప్రదేశాల్లో పగుళ్ళు ఏర్పడ్డాయి. ఐతే ఇందులో క్వాలిటీ లేదని, భారీఎత్తున అక్రమాలు జరిగాయని.,ఇలా తొందరపడి ఆరోపణలు చేయడం భావ్యం కాదుకానీ.,ప్రాథమికంగా పరిశీలించినప్పుడు మాత్రం సవాలక్ష సందేహాలు కలుగుతున్నాయి. కాలనీల్లోని ప్రజలకు పదికాలాలపాటు ఉపయోగపడాల్సిన ఈ నిర్మాణాల్లో.,పురిట్లోనే ఇలాంటి లోపాలు కనిపిస్తే అది పాలకులకు-ప్రభుత్వానికి కూడా మంచిది కాదు. పైగా దమ్మపేట అంటే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంటి రాజకీయ ఉద్దండుడు మొదలు ప్రస్తుత ఎంఎల్ఏ కూడా ఇక్కడివారే. అలాంటి పరిస్థితుల్లో ఇలాంటి సివిల్ వర్కుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిందే. ఇప్పుడు నేరుగా విషయానికి వస్తే.,పట్టణంలోని అర్బన్ కాలనీ, మోడల్‌కాలనీల్లో ఈఏడాది మార్చి లో వేసిన సిమెంట్ రోడ్ల క్వాలిటీపై సర్వత్రా చర్చ సాగుతున్నది. ఇందాక చెప్పినట్లు రోడ్డు మధ్యలోనే పగుళ్ళు ఏర్పడ్డాయి. పంచాయతీరాజ్ అధికారులు కొందరేమో ఇవి "గాలిపగుళ్ళంటున్నారు". అంటే జాయింటింగ్‌లో సహజంగా ఇలాంటివి వస్తుంటాయని వాళ్ళ వివరణ. ఐతే ఇందులోనే వారుచెబుతున్నదాంట్లో కాస్త తేడాకొడుతున్నది. గాలిపగుళ్ళంటారు.,కాంక్రీట్ మిల్లర్ మరమ్మతు వల్ల పని ఆపేసి ఆ మర్నాడు మళ్ళీ వర్క్ మొదలెట్టారని కూడా అంటారు. అంటే ఇక్కడ అడ్మినిస్ట్రేటివ్ డిఫెక్ట్ కనపడుతున్నది. సిమెంట్ కాంక్రీట్ విషయంలో ఇలాంటి జాప్యం కూడదు. దీనివల్ల అక్కడ జాయింట్ ఎలాగూ కలవదు. తద్వారా పగుళ్ళు వస్తాయి. కాంక్రీట్ పనులప్పుడు ఇలాంటి పనికిమాలిన మిల్లర్స్‌ని ఎలా పెడతారో అర్థంకాదు. సరే యంత్రాలన్నాక మరమ్మతు చెప్పిరాదు. అంగీకరించాల్సిందే. తక్షణ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోకుండా ఆ మర్నాటి దాకా వర్క్‌ని ఎలా ఆపేస్తారు ? ఇంజనీర్ల మాటతీరు గమనిస్తుంటే కాంక్రీటప్పుడు సంబంధిత సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ కొరవడినట్లుగా కూడా అనిపిస్తుంది. ఎవరో పంచాయతీ గుమాస్తాల అజమాయిషీ పెట్టినట్లు వాళ్ళే శెలవిస్తున్నారు. ఓ కాంట్రాక్టర్‌కి పనులప్పగించేప్పుడే ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు తన అసంతృప్తి వ్యక్తం చేశారట. కాకపోతే ఇక్కడొచ్చిన ప్రధాన సమస్యల్లా ఈ వర్కుల్ని చేయడానికి ఆందరూ ముందుకు రారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధులు కావడం, అందునా సకాలంలో బిల్లులు అందకపోవడం వంటి సమస్యల వల్ల ఈ లాంటి కాంట్రాక్టర్ల మీదనే ఆధారపడాల్సి వస్తున్నది. వీళ్ళేమో సకాలంలో బిల్లులు రావంటూ బిక్కమొఖం పెడుతుంటారు. దాంతో ఈ పనులమీద జనం చూపు కాస్త తగ్గుతుంది. మరి గ్రాంటు వచ్చాక తీసుకోకుండా ఉంటారా ? తీరా అప్పుడు నాణ్యత తిరిగి వస్తుందా అనే వాదనలు కూడా లేకపోలేదు. సరే ఇదిలా ఉంటే ఈ రెండు కాలనీల్లోని రహదారుల పగుళ్ళ సంగతి అటుంచితే.,మందం (థిక్‌నెస్) కూడా నిర్ణీత ప్రమాణాలకన్నా తక్కువగానే ఉన్నది. 7అంగుళాలుండాల్సిన పరిస్థితుల్లో గరిష్ఠంగా 6.1/4 కొలతలున్నాయి. ఎక్కడో ఒక్కచోటంటే అనుకోవచ్చు. అలా కాదు. మొత్తం అంతటా ఇదే మెజర్‌మెంట్. అంతే అలానే ఉంటుంది. అసలు సైడ్‌న అమర్చే కొబ్బరి చెక్కల కొలత ఒక్కోచోట ఒక్కోలా ఉండదు కదా. మరి ఇది తప్పేకదా. నిబంధనలకు విరద్ధమే కదా. ప్రతీ రోడ్డుని ఇలానే పోశారా అనే అనుమానాలు కలగుతాయి కదా. దీనికీ కొందరు కాంట్రాక్టర్లు సమాధానం చెబుతున్నారు. క్వాలిటీ కంట్రోల్ వారు "కోర్ కటింగ్" చేసి దాని రిజల్ట్ ఆధారంగా మాత్రమే ఎంబిలు చేసి బిల్లులు ఇస్తారని, ఇందులో మోసం చేయడానికి అవకాశమే లేదని వారు వాదిస్తున్నారు. మరి ఈ గందరగోళాన్ని పంచాయతీరాజ్ వారు ఎలా పరిష్కరిస్తారో చూడాలి. నిర్మాణ సమయంలో దుబ్బ ఇసుక ని కూడా వాడారనే వాదన కూడా ఉన్నది.

### అవి గాలి పగుళ్ళే : పిఆర్ ఎఈ శ్రీధర్

దీనిపై అశ్వారావుపేట పంచాయతీరాజ్ ఎఈ శ్రీధర్ వద్ద ప్రస్తావించగా, అవి గాలి పగుళ్ళని కొట్టిపారేశారు. కాంక్రీట్ మిల్లర్ మరమ్మతు కారణంగా మర్నాటిదాకా పని ఆగడంవల్ల జాయింట్ కలవలేదన్నారు. దుబ్బ ఇసుక సంగతి తనకు తెలియదని, అయినా నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీ పడేది లేదని వివరించారు. థిక్‌నెస్ అంశంలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. వాస్తవ కొలతల ఆధారంగా మాత్రమే ఎంబిలు తీస్తామని చెప్పారు.






# ఆత్మీయ సమ్మేళనంతో మంత్రిలో ఆందోళన








**అందుకే ఫ్రస్టేషన్‌తో ఏవేవో మాట్లాడుతున్నారు**

**పార్టీలో ఉన్నపుడు అక్రమ సంపాదనపై ఎందుకు మాట్లాడలేదు**

**నీ పక్కన ఉన్న కట్టప్పల గురించి ఆలోచించుకో**

**విలేకరుల సమావేశంలో పొంగులేటి అనుచరులు మువ్వా, స్వర్ణకుమారి, నగేశ్ యాదవ్**



ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మంలో పొంగులేటి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం చూసి పువ్వాడ అజయ్‌కుమార్‌కు పూనకం వచ్చిందని, వచ్చిన జనసందోహాన్ని చూసి తట్టుకోలేక ఫ్రస్టేషన్‌ల్లో ఏవేవో మాట్లాడుతున్నారని పొంగులేటి అనుచరులు మువ్వా విజయ్ బాబు అన్నారు. మంగళవారం శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మువ్వా మాట్లాడారు. పొంగులేటి అడగడం వల్లే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చాయని, ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను మాత్రం పొంగులేటి తీసుకుంటారని తెలిపారు. 30 ఏళ్ల పాటు కాంట్రాక్టర్‌గా కష్టపడ్డ పొంగులేటి ఇప్పుడు ఈ స్థాయికి వచ్చారని, కూనవరంలో దేంతో మీ ప్రస్థానం మొదలైంది.. ఖమ్మంలో కోట్లకు ఎలా పడగలెత్తారో చెప్పాల్సిన అవసరం మీకుందని పువ్వాడను ప్రశ్నించారు. పొంగులేటి అక్రమంగా సంపాదించాడని ఇప్పుడు మాట్లాడుతున్న మీరు.. మీ పార్టీలో ఉన్నప్పుడు ఈ విషయం గుర్తుకురాలేదా? అని నిలదీశారు. కొత్త బస్టాండ్ నిర్మాణ వ్యయాలేంటి? గోళ్లపాడు ఛానల్ ద్వారా దండుకున్నదెంత? అందరికీ తెలుసునన్నారు. బైరటీస్ అక్రమ వ్యవహారంపై త్వరలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. డీసీసీబీలో ఎలాంటి అక్రమాలు జరగలేదని అన్నింటికీ లెక్కలున్నాయని వెల్లడించారు. ఈ విషయమై అష్టలక్ష్మి గుడి దగ్గర ప్రమాణం చేయడానికి తాము సిద్ధమని, మీరు సిద్ధమా అంటూ పువ్వాడకు సవాల్ విసిరారు. పార్టీ ఆఫీసులో నీ ఫొటు తీసేశారని, మొదట నీ పక్కన ఉన్న కట్టప్పల గురించి తెలుసుకోవాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో ప్రజా క్షేత్రంలో మీకు ఓటమి తప్పదు గుర్తుంచుకో అంటూ మువ్వా ఫైర్ అయ్యారు. మద్దినేని బేబీ స్వర్ణకుమారి మాట్లాడుతూ.. పువ్వాడ నాగేశ్వరరావు పేరు చెడగొట్టొద్దని మంత్రి అజయ్ కుమార్‌కు సూచించారు. శ్రీనివాసరెడ్డిపై ఆరోపణలు మానుకొని ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్పొరేటర్ దొడ్డా నగేశ్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఖమ్మంలో పువ్వాడపై పోటీచేసిగెలిచే బచ్చాను నేనే అని, అనవసరమైన మాటలతో కాలయాపన చేయకుండా పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మందడపు తిరుమలరావు, బోడా శ్రవణ్, మియా భాయ్, దంపల రవి కుమార్, మందడపు నాగేశ్వరరావు, దుర్గా, నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.